18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 11 ఫిబ్రవరి 2025 | పేజీలు 12

## ప్రథమ చికిత్స ముసుగులో

# వ్యాపారం



**పరిగి మేజర్ న్యూస్:** గ్రామీణ వైద్యులు కేవలం ప్రథమ చికిత్స అందించాలి ఫీజు 30 రూపాయల నుంచి 50 రూపాయలు మెడికల్ బిల్లు మాత్రం 1000. తొందరగా పెద్ద డాక్టర్లుగా మారిపోవాలి మాకు మించిన డాక్టర్లు లేరు అనుకొనేలా నిరుపేదల మీద ప్రయోగాలు పరిగి మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి అత్యవసర చికిత్స అందించాల్సిన ప్రథమ చికిత్స కేంద్ర0 ఆర్ఎంపీలు పూర్తి వ్యతిరేకంగా పని చేస్తున్నారు. కొన్ని అత్యవసర పరిస్థితులలో కొంతవరకు రోగులకు వైద్యం అందించి ఆ రోగానికి సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రి వెళ్లి కలవండి అని చెప్పే డాక్టర్లు కరువయ్యారు. రెండురోజులు వదులుకొని రండి 90శాతం వికటిస్తే తప్ప పంపించారు నిరుపేదల దగ్గర నుంచి దోచుకోవడం చాలా మంది ఆసుపత్రులు తెరిచి పడకలు ఏర్పాటు చేసుకుని సెలైన్ బాటిల్స్ వేస్తూ అడ్డంగా దోచుకుంటున్నారు ఎక్కడ చూసిన ఇదే పరిస్థితి క్లినిక్ వాళ్ళు కారులో వెళ్లి మరి వైద్యం అందిస్తున్నారు ఎందుకు ఇంతలా రెచ్చిపోతున్నారు అర్థం కావటం లేదు. సెలైన్ ఇంజక్షన్ టాబ్లెట్ ఫీజు కలుపుకొని ఆ రోజుకి వైద్యం అందిస్తున్నారు వీరిని ప్రశ్నించి ఎందుకు పడకలు

మిగతా 02 ▸▸




**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**పేద ప్రజల ప్రాణాలు తోడేస్తున్న తోడేళ్లు**

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీలో ఇదే తంతు**

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో

# అడ్డగోలు వసూళ్లు

**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రితో పాటుగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పేద ప్రజల రక్తాన్ని పీల్చే జలగలు, తోడేళ్లు తయారయ్యారు. చీకటి పడితే వారి వ్యవహారం పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్న వైనాలు బయటకొస్తున్నాయి. ప్రతిరోజు పర్యవేక్షిం చాల్సిన అధికారులు తమ నిర్లక్ష్యపు ధోరణితో కార్యాలయాలకే పరిమితమయ్యారు.**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

ఆసుపత్రి ప్రాంగణంలోనే ఉంటూ విధులు నిర్వహించాల్సిన అధికారులు ఒక్కరంటే ఒక్కరు కూడా కనిపించకుండా తమ ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తుండడంతో ఆసుపత్రి వ్యవహారం దౌర్భాగ్యంగా తయారయింది. ఈ అంశానికి సంబంధించి నిత్యం పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్న అధికార యంత్రాంగంలో మాత్రం ఎలాంటి మార్పు రాకపోవడం అత్యంత దౌర్భాగ్యం అని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ నిర్వహించిన రేడియో కార్యక్రమంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు కూడా చేశారు. అయినా కూడా కనికరం లేని ఇక్కడి సిబ్బంది తమ దిక్కుమాలిన వ్యవహారాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు ఉదయం పదికి వచ్చే 12 తర్వాత జంప్ అవుతున్నారు. కేవలం అధికారిక లెక్కలలో మాత్రమే ఇక్కడ ఉండి వ్యవహరిస్తున్నామని చెప్పుకోవడం తప్ప వారు విధులలో ఉండడం లేదంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి.




**సిటీ స్కాన్ లో ఒక్కొక్కరు 100 అందించాలి**

ఈనెల ఏడవ తేదీన నగరానికి చెందిన ఓ మహిళ అత్యవసర పరిస్థితుల్లో అర్ధరాత్రి ఆసుపత్రికి చేరుకుంది. దీంతో ఆమెకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమె పరిస్థితిని పరిశీలించిన అనంతరం ఆమెకు సిటి స్కాన్ చేయమని తెలియజేశారు. ఇందుకు సంబంధించి నివేదికలను వైద్యులు సిద్ధం చేసి అందించారు.

మిగతా 3లో



## పరిశుభ్రత, ఆరోగ్యంపై

# పిల్లలకు అవగాహన కల్పించాలి

**జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డీఎంహెచ్ఓ ఈబీ దేవి**

**పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేసిన ఎమ్మెల్యే**

ఆరోగ్యవంతమైన పిల్లల భవిష్యత్ కోసం ఈ మాత్రలు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** చిన్న వయసు నుంచే పిల్లలకు పరిశుభ్రత, ఆరోగ్యంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నగరంలోని శారదా మున్సిపల్ స్కూల్లో జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిఎంహెచ్ఓ ఈబీ దేవి,

మిగతా 3లో

## కల్లు గీత కులాల వారికి

# లాటరీ ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు..




**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని కల్లుగీత కులాల వారికి మద్యం దుకాణాలను రిజర్వు చేస్తూ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో శ్రీ సత్య సాయి జిల్లాలోని 9 కల్లు గీత ఉప కులాల వారికి దుకాణాల కేటాయింపుకు లాటరీ నిర్వహించారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని సాయి ఆరామంలో ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ లాటరీ ప్రక్రియను ప్రారంభించారు. జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దరఖాస్తు దారులకు దుకాణాలు కేటాయింపు కొరకు ఏర్పాటుచేసిన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధానం ద్వారా జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ ప్రక్రియ జరిగింది. జిల్లాలో 9 మద్యం దుకాణాలకు గాను 59 దరఖాస్తులు వచ్చాయి. పుట్టపర్తి స్టేషన్ కు సంబంధించి ఒక దుకాణానికి 10 దరఖాస్తులు రాగా, పుట్టపర్తి మండలం బీడుపల్లి గ్రామానికి చెందిన ఈడిగ శ్యామల అనే మహిళకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నిర్వహించిన లాటరీ పద్ధతి ప్రక్రియలో దుకాణం దక్కింది. హిందూపురంకు సంబంధించి 3 దుకాణాలకు 38 దరఖాస్తులు రాగా ఇందులో 88 దుకాణం హిందూపురం పట్టణానికి

మిగతా 3లో



## ప్రశాంతి నిలయంలో యజ్ఞశాల నిర్మాణ పూజ..

పుట్టపర్తి,మేజర్ న్యూస్:

శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకొని ఈనెల 14 నుంచి 25 వరకు తలపెట్టిన అతిరుద్ర మహాయజ్ఞంకు సంబంధించి సోమవారం యజ్ఞశాల నిర్మాణ పూజ నిర్వహించారు. ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభ మందిరంలో సోమవారం ఉదయం శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ దంపతులు యజ్ఞశాల నిర్మాణ పూజలో పాల్గొన్నారు. 12 రోజులపాటు జరిగే అతిరుద్ర మహాయజ్ఞం కు సంబంధించి 11 హెూమ గుండాలను

మిగతా 3లో

## ప్రకాష్ రెడ్డి, గోరంట్ల మాధవ్

# నోరు అదుపులో పెట్టుకోండి..!

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక..**

**గుంతపల్లి ఘటనను రాజకీయం చేసి మాపై నెట్టుతారా..?**

**మా దృష్టి అభివృద్ధి వైపు ఉంది.. మీపై వచ్చేలా చేసుకోవద్దు**

**మీ ఆధిపత్య పోరులోకి మా కుటుంబాన్ని ఎందుకు తీసుకొస్తారు..**

**వ్యవస్థల్ని నిర్వీర్యం చేయడం, వాడుకోవడం గురించి మీరు చెబుతారా..**



**రామగిరి మేజర్ న్యూస్ :** రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. అనంతపురం నగరంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా వారు చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. కనగానపల్లి మండలం గుంతపల్లి గ్రామంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవను రాజకీయం చేస్తూ.. మా కుటుంబంపై విమర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు?. ఈ ఘటనలో రెండు వైపుల వారికి గాయాలయ్యాయని.. దానిని మేము వైసీపీ చేసిన దాడిగా చెప్పలేదన్నారు. గతం నుంచి వారి మధ్య మనస్పర్థలు, వ్యక్తిగత కారణాలతో గొడవ పడితే తెలుగుదేశం పార్టీకి, పరిటాల కుటుంబానికి ఆపాదిస్తారా అంటూ నిలదీశారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని దాడులు చేశారో.. ఎంత మంది మీద అక్రమ కేసులు పెట్టించారో లెక్కే లేదన్నారు. పైగా పోలీసుల గురించి, పోలీస్ వ్యవస్థ గురించి ప్రకాష్ రెడ్డి మాట్లాడటం చాలా

మిగతా 3లో

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో పాల్గొన్న వైద్య అధికారి గుణపాటి శ్రావణ్ కుమార్



**డి.హీరేహాళ్ మేజర్ న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని మాడెనహళ్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో హీరేహాళ్ వైద్య అధికారులు గుణపాటి శ్రావణ్ కుమార్, నజీనీన్, ఆధ్వర్యంలో విద్యార్థులకు హాల్బెండ్ జోల్ గుళికలను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శివ, ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్, సిబ్బంది భువనేశ్వరి, పార్వతి, భాగ్యమ్మ పాల్గొన్నారు.

## చిన్న జలాలపురం వద్ద ఆటో బోల్తా.. పలువురికి గాయాలు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలోని సింగనమల నియోజకవర్గం సింగనమల మండలం చిన్న జలాలపురం వద్ద దండరావప్ప గుట్ట వద్ద ప్యాసింజర్లతో వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో సింగనమల మండల కేంద్రానికి చెందిన పలువురికి గాయాలు అయ్యాయి. గుట్ట వద్ద ఉన్న శివాలయంలో పూజలు నిర్వహించేందుకు సింగనమల మండల కేంద్రానికి చెందిన మహిళలు వెళుతున్న ఆటో ఒకసారిగా అదుపుతప్పి బోల్తాపడడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో సావిత్రమ్మ, గాయత్రి, ఆదిలక్ష్మి తో పాటు మరి కొద్ది మందికి గాయాలయ్యాయి గాయపడిన వారిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా కలెక్టరేట్ వద్ద రైతు ఆత్మహత్యాయత్నం



**అనంతపురం మేజర్ న్యూస్ :** నగరంలోని జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం సలకం చెరువుకు చెందిన ముత్యాల శివయ్య అనే రైతు నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తనకు చెందిన భూమిని రీ సర్వే పేరుతో సచివాలయ సర్వేయర్ అరుణ్, మండల సర్వేయర్ గోవిందరాజులు 18 సెంట్ల భూమిని రాధాకృష్ణ అనే వ్యక్తి పేరు మీద మార్చారని దీంతో తనకు చెందిన భూమిని ఇతరులకు రాయడంతో తాను తీవ్ర ఇబ్బందులు పడ్డాను అని తెలిపారు. ఈ అంశానికి సంబంధించి గతంలో అనేకసార్లు గ్రామ రెవెన్యూ సదస్సులు, జిల్లా కలెక్టరేట్ ఫిర్యాదు, గ్రామసభలలో కూడా తాను తన సమస్యను వివరించినానని అయినా అధికారులు నిర్లక్ష్యం చేసి తనకు చెందిన భూమిని ఇతర వ్యక్తికి రాయడంతో ఈ అంశంలో తాను తీవ్ర ఇబ్బందులు పడిన కనీసం కనికరం లేని అధికారులు తనను వేధింపులకు గురిచేశరని ప్రస్తుతం తన భూమిని కా చేసిన వ్యక్తి తనపై దూషణలకు దాడులకు పాల్పడుతున్నాడని తీవ్ర మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితుడు తెలిపారు. దీంతో గమనించిన పోలీసులు అతనిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సరోజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తాడిపత్రి ప్రాంతానికి చెందిన బాలమ్మ అనే వృద్ధురాలు సోమవారం ఉదయం మృతి చెందింది. గత కొద్ది రోజుల క్రితం తాడిపత్రిలో అపస్మారక సతిలో పడి ఉన్న ఆమెను గమనించిన పోలీసులు ఆమెను 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ ఆమె సోమవారం ఉదయం మృతి చెందింది. మృతదేహాన్ని మార్చురీ గదిలో భద్రపరిచారు. వారి కుటుంబ సభ్యులు సంబంధికులు తగిన ఆధారాలతో వస్తే వారికి మృతదేహం అప్పగించడం జరుగుతుందని తెలిపారు.

# మున్సిపల్ స్థలాల్ని కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**నగరపాలక సంస్థ గ్రీవెన్స్ లో ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే**

**మున్సిపల్ స్థలాల కబ్జాతో పాటు పలు అంశాలపై ఫిర్యాదులు**

**డ్రైనేజీ, స్ట్రీట్ లైట్ల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించాలని అధికారులకు ఆదేశం**

**సెంట్రల్ పార్క్, ప్రసన్నాయపల్లి వద్ద మున్సిపల్ స్థలాల్ని స్వాధీనం చేసుకుంటాం**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ స్థలాలు కబ్జాపై ఎమ్మెల్యే దగ్గుబాటి సీరియస్ అయ్యారు. వెంటనే ఆక్రమించిన ప్రాంతంలో సర్వే చేయించి మున్సిపల్ స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామితో కలసి ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదుల స్వీకరించారు. అధికారులతో కలిసి ప్రతి ఒక్కరి సమస్య ఓపిగ్గా అడిగి తెలుసుకున్నారు. నగరంలోని సెంట్రల్ పార్క్ స్థలం కబ్జాకు గురైందని కొందరు ఫిర్యాదు చేయగా మరికొందరు డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, తాగునీరు వంటి సమస్యల మీద ఫిర్యాదులు చేశారు. వీటన్నింటిపై తక్షణమే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ పార్క్ స్థలం చాలా విలువైనదని దీనిని కొందరు ఆక్రమించారని వెంటనే సర్వే చేపట్టి ఆక్రమించిన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. అలాగే ప్రసన్నాయపల్లి వద్ద ఉన్న 20 ఎకరాల స్థలం ఉందని, అది కూడా కబ్జాలకు గురైందని. దీనిని కూడా తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. ఆక్రమణలను ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసారన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఈ సమస్య తీర్చడానికి 60 ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ మంజూరైందన్నారు. అయితే అది ఇప్పటికే పూర్తైందని.. దీనిని త్వరలోనే అందుబాటులోకి తెస్తామని ఆయన వివరించారు. మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు. మరోవైపు మున్సిపల్ కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

## ప్రథమ చికిత్స ముసుగులో వ్యాపారం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేశారు ఎందుకు అర్హతల మించి వైద్యం చేస్తున్నారు పలువు కంపెనీలకు సంబంధించిన మెడికల్ స్టోర్ వాళ్లతో కలుసుకొని లాభసా టిగా ఏకంగా ప్రథమ చికిత్స కేంద్రం చిటీలు ముద్రించి నిరుపేదలకు పెద్ద డాక్టర్ లాగా చలానామని అవుతున్నట్టుగా కలరింగ్ ఇస్తున్న వీరిపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది విచ్చలవి డిగా ఏర్పాటు చేసుకున్న పడకలు తొలగిస్తే బాగుంటుంది ప్రజాసంఘాల నాయకులు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**మెడికల్ షాపు (గ్రామిణ ప్రాంతంలోని దుకాణాలు) ముసుగులో పట్టపగలే నిలువు దోపిడీ**

తల నొప్పోందా..? జ్వరం వస్తోందా? కడుపు నొప్పి.. ఒళ్లు నొప్పులతో భరించలేకుండా ఉన్నారా? నిద్ర పట్టడం లేదా? ఏం భయం లేదు. అనారోగ్య సమస్యలపై డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే లేదు. తలెత్తిన అనారోగ్యం గురించి చెబితే చాలు.. మెడికల్ షాపుల్లో అన్ని రకాల మందులూ ఇస్తారు. ఎంత మొత్తంలో కావాలన్నా ఇస్తారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ అవసరమే లేదు. ఏ మందులు వేసుకోవాలో.. రోజుకు ఎన్ని వేసుకోవాలో.. ఎన్ని రోజులు వాడాలో కూడా మెడికల్ షాపుల నిర్వాహకులే చెప్పేస్తారు. ఈ విధంగా పరిగి మండలం వ్యాప్తంగా గ్రామాల్లో దుకాణాల్లో మెడికల్ షాపుల నిర్వాహకులు అడ్డగోలు వ్యాపారం నిర్వహిస్తున్నారు. అల్లోపతి మెడిసిన్ విచ్చలవిడి అమ్మకాలపై ఔషధ నియంత్ర అధికారులు పట్టించుకోవడం లేదు. అప్పుడప్పుడు తనిఖీలు చేయడం, నామమాత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది. నిబంధనల ప్రకారం వైద్యుల ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మెడికల్ షాపుల్లో మందులు ఇవ్వాలి. ఈ నిబంధనలను చాలా మంది దుకాణదారులు పాటించడం లేదు. జ్వరం, జలుబు, తలనొప్పి, కడుపునొప్పి గ్యాస్ట్రిక్ సమస్యలు, ఒంటినొప్పులు తదితర సమస్యలకు మెడికల్ షాపుల్లో అడగ్గానే మందలిస్తున్నారు. కార్డియాలజీ, సైక్రియాట్రిక్, న్యూరాలజీ, యూరాలజీ, బ్రెయిన్ స్ట్రోక్, డయాబెటిక్, బీపీ, థైరాయిడ్, యూరిన్ ఇన్ఫెక్షన్ తదితర సమస్యలకు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదు. ఈ వ్యాధుల ఔషధాల్లో హై డోస్.. లో డోస్ అనే రకాలు ఉంటాయి. వ్యాధి తీవ్రత, రోగి వయసు, శరీర తత్వం తదితరాలను బట్టి డాక్టర్లు మెడిసిన్‌ను నిర్ణయిస్తారు. సాధారణంగా మెడికల్ షాపునకు వెళ్లి అడిగితే ఏ రోగానికైనా ఎన్ని మందులు కావాలన్నా ఇచ్చేస్తున్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడ్డవారు కొందరు దగ్గుకు వాడే సిరప్‌లు తాగుతున్నారు. కోరెక్స్, పెన్సిడ్రిల్ వంటి ఔషధాలు కొంత మత్తును కలిగిస్తాయి. ఆల్కహాల్ ఇతర మత్తు పదార్థాలకు బానిసైనవారు అవి దొరకని సమయాల్లో మెడికల్ సిరప్‌లు వాడుతున్నారు. ఈ తరహా సిరప్‌లు డాక్టర్ రాసిస్తేనే రోగికి ఇవ్వాలి. కానీ కొన్ని మెడికల్ షాపుల్లో దుకాణాల్లో ఎవరు ఏమి అడిగినా ఇచ్చేస్తున్నారు.

## జేఎన్టీయూఏ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో అవగాహన సదస్సు




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో ఒక్క రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కియా మోటార్స్ అనంతపురం నుండి అసిస్టెంట్ మేనేజర్ జి. అశోక్ విచ్చేసి కెరీర్ అపార్చునిటిస్ మెకానికల్ ఇంజినీరింగ్ విభ గురించి విపులంగా విద్యార్థులతో సవ్వివరంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్న రెడ్డి మాట్లాడుతూ.. ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహిచడం వలన విద్యార్థులు తమకున్న నూతన ఆలోచనలను మిగతా వారితో పంచుకొని నూతన పరిశోధనలు చేయడానికి ఎంతో ఉపయోగపడుతుందని కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోలని తెలిపారు. కార్యక్రమంలో మెకానికల్ ఇంజినీరింగ్ హెచ్ఓడిడాక్టర్ కే. కళ్యాణి రాధా ఈ అవగాహన సదస్సు కు సంబంధించిన ప్రాముఖ్యతను వివరిస్తూ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో ఉన్నటువంటి అన్ని అవకాశాలను గురించి విపులంగా వివరించారు. కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు కే. హేమ చంద్రా రెడ్డి, డాక్టర్ డి. శ్రీనివాసన్, డాక్టర్ బి. ఓం ప్రకాశ, భోధన, భోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంద్రావతి పొలాల్లో మిరప పంట కోత ప్రయోగాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇంద్రావతి గ్రామ పొలాల్లో రైతులు ఖరీఫ్ లో సాగు చేసిన మిరప కోత దశలో ఉందని, ఫ్యూచర్ జనరలీ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్నట్లు ఉద్యాన అధికారి నెట్టికంటయ్య తెలిపారు. ఇంద్రావతి గ్రామ పొలాల్లో కంపెనీ డివిజనల్ కోఆర్డినేటర్ షఫీ ఉద్యాన అధికారి నెట్టికంటయ్య సంయుక్తంగా సోమవారం పంట కోత ప్రయోగాలకు చర్యలు చేపట్టారు. గ్రామానికి చెందిన కె మారుతి తండ్రి కే వెంకటేశులు తన సొంత పొలం సర్వేనెంబర్ 119 లో సాగుచేసిన మిర్చి పంటను తొలగించి దిగుబడి లెక్కించినట్లు తెలిపారు. మొదటి కోతలో భాగంగా 5×5 మీటర్ల విస్తీర్ణంలో ఉన్న మిరప పంటను తొలగించి దిగుబడి లెక్కించగా 2.850 కేజీల దిగుబడి వచ్చినట్లు వెల్లడించారు. ఉద్యాన అధికారి నెట్టికంటయ్య మాట్లాడుతూ మరో పది రోజుల్లో రెండో కోత పంట దిగుబడి లెక్కించనున్నట్లు తెలిపారు. రెండు ఎకరాల పొలంలో మిరప సాగుకు రూ.3లక్షల పెట్టుబడి పెట్టినట్లు ఆశించిన దిగుబడి రాలేదని రైతు మారుతి వాపోయారు. ఈ కార్యక్రమంలో విఎస్ఏ ఉష, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించండి : డాక్టర్ శంకర్ నాయక్



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని 1-19 సంవత్సరాల వయస్సు గల వారికి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాలలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నులి పురుగుల నివారణకు ఆల్బెండైజోల్ ట్యాబ్ లెట్స్ పంపిణీ చేసినట్లు తరిమెల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య అధికారి డాక్టర్ శంకర్ నాయక్ తెలియజేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శింగనమల మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలోను, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోను, జూనియర్ కళాశాలలోను వైద్య సిబ్బంది వెళ్లి విద్యార్థులు అందరికి పంపిణీ చేశామని వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడిని సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగులతో పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల క్షీణిస్తుంది

## వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నులిపురుగుల మూలంగా పిల్లలు అనేక రుగ్మతుల బారిన పడి వీటి వల్ల వారిలో శారీరక, మానసిక ఎదుగుదల క్షీణిస్తుందని, నులిపురుగుల నివారణకు 1 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇస్తారని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో రాకెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, కళాశాలల్లోని 1 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరుగుతున్నట్లు తెలిపారు. దీంతో నులిపురుగులు నివారించి, రక్తహీనత రాకుండా కాపాడవచ్చు అని చెప్పారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలని సూచించారు. ఆరు బయట మలవిసర్జన చేయరాదని, చేతులు తరచూ సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. వారానికి ఒకసారి గోర్లు కత్తిరించుకోవాలని, చెప్పులు ధరించి బయట తిరగాలని అవగాహన కల్పించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 95 శాతం విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం షకీలా, ఉపాధ్యాయురాలు గంగాభవాని, పిడి చంద్రశేఖర్, హెల్త్ సూపర్వైజర్ స్వర్ణలత పాల్గొన్నారు.

# పరిశుభ్రత, ఆరోగ్యంపై పిల్లలకు అవగాహన కల్పించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి



మున్సిపల్ కమిషనర్ బాలా స్వామితో పాటు పలువురు ఉపాధ్యాయులు, వైద్యాధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల భవిష్యత్తు కోసం ఈ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు కడుపులో ఉన్న పురుగులు నివారణ కోసం ఈ మాత్రలు ఉపయోగపడతాయన్నారు. దీనికోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని ఆయన వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో ఏడాదికి రెండుసార్లు ఈ మాత్రలు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. జిల్లాలోని ఆరు లక్షల 8వేల 529 మంది విద్యార్థులకు ఈ నులిపురుగులు నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఈ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ విద్యార్థుల సంక్షేమం, చదువు కోసం ఎంతో ఖర్చు చేస్తున్నట్టు వివరించారు. మరోవైపు అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న మాట్లాడుతూ పిల్లలు పరిశుభ్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భోజనం చేసే సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని అప్పుడే ఆరోగ్యం బాగుంటుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో 1- 19 సంవత్సరాలలోపు పిల్లందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తారన్నారు. భోజనం అనంతరం మాత్రమే టాబ్లెట్ తీసుకో వాలని సూచించారు. ఒకటి నుండి రెండేళ్ల చిన్నారులకు సగం టాబ్లెట్ వేయాలన్నారు. పులి పురుగుల నివారణ టాబ్లెట్లు తీసుకోవడం వల్ల ఇతర ఆరోగ్య సమస్యలు రావని, మాత్రలు వేసిన అనంతరం ఎటువంటి అనారోగ్య లక్షణం కనిపించినా వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, సిడిపివో లలిత, డిప్యూటి మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, టీడీపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, మాజీ కార్పొరేటర్ సరళ, తెలుగు మహిళ నాయకులు సంగా తేజస్విని, వడ్డే భవాని, చరిత, తెలుగుదేశం పార్టీ నాయకులు గోపాల్ గౌడ్, మణి రవి వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అడ్డగోలు వసూళ్లు

▸▸ మొదటి పేజీ తరువాయి

దీంతో వారు సిటీ స్కాన్ కేంద్రానికి చేరుకునే సమయానికి ఒంటిగంట అయ్యింది. దీంతో వారు రాత్రి సమయం అయ్యిందని డబ్బులు అందిస్తేనే సిటీ స్కాన్ చేస్తానని అక్కడ ఉన్న సిబ్బంది నిక్కచ్చిగా వివరించాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సిటీ స్కాన్ వద్ద అనధికారికంగా విధులు నిర్వహిస్తున్న వారు సంబంధిత రోగులు వారి సహాయకులపై నోరు పారేసుకోవడం వారిని నీచాతి నీచంగా చూడడం ఆనవాయితీగా ఉందని రోగులు వారి సహాయకులతో పాటు సిబ్బంది కూడా వాపోతున్నారు.

అర్ధరాత్రి సమయం దాటిందని ఒక్కొక్కరు 100 రూపాయలు అందిస్తే తప్ప తాను సిటీ స్కాన్ చేయనని సంబంధిత సిబ్బంది వివరించాడు. దీంతో కనీసం వంద రూపాయలు కూడా చెల్లించలేని అత్యంత పేదలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వస్తారనే కనీస కనికరం లేని ఆ సిబ్బంది అత్యంత దయనీయంగా వ్యవహరిస్తూ వారి నుంచి 100 రూపాయలు ఫోన్ పే ద్వారా అందించే తరువాత వారికి సిటీ స్కాన్ చేశాడు. వారు 7569432822 అనే నంబరు కలిగిన శివ శంకర్ నాయక్ అనే ఫోన్ పే కు 100 రూపాయలను జమ చేసిన తరువాత వారికి సీటి స్కాన్ చేశారు.

### ఎందుకింత దౌర్భాగ్యం

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే సిబ్బంది ఇలాంటి దౌర్భాగ్యంగా వ్యవహరిస్తుంటే ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారని తీవ్రమైన విమర్శలు వెళ్ళు వెతుతున్నాయి. ఈ వ్యవహారంలో ఉన్నతాధికారులకు కూడా వాటా వెళుతుందని తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. వారే వీరిని వసూళ్లు చేయమని చెప్పారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. అసలే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అందరి వ్యవహారం దౌర్భాగ్యంగా మారింది. ఇక్కడ విధులు నిర్వహించే వారికి నిర్లక్ష్యపు జబ్బు సోకిందనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. బ్రతికున్న వారిని చంపేయడం వీరికి చాలా సులభమైన వ్యవహారంగా చెప్పవచ్చు. అదేవిధంగా వీరిపై ఎన్ని కథనాలు ఆరోపణలు వచ్చిన తిలాపాపం తలా పిడికెడు అన్నట్లుగా పంచుకొని వ్యవహరించే తీరుతో పేద ప్రజల ప్రాణాలతో నిత్యం వారు చలగాటం ఆడుతున్నారు. ఇలాంటి వ్యవహారంపై కనీస చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోజురోజు ఇలాంటి తంతులు కొనసాగుతున్నాయని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు తమ విధానాలను మార్చుకొని ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

# ప్రకాష్ రెడ్డి, గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకోండి.!

▸▸ మొదటి పేజీ తరువాయి

విడ్డూరంగా ఉందన్నారు. పోలీస్ వ్యవస్థతో పాటు అన్ని వ్యవస్థల్ని నాశనం చేయడంతో పాటు వాటిని మీ స్వార్థం కోసం వాడుకున్న సంగతి మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. గోరంట్ల మాధవ్ ఇప్పుడు నిద్రలేచి కబడ్దార్ అంటూ అరుస్తున్నారని సునీత ఫైర్ అయ్యారు. గతంలో మీరు చేసిన వాటి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత బాగుంటుందన్నారు. సభ్యత, సంస్కారం ఉంది కాబట్టి చెప్పడం లేదన్నారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని అరాచకాలు, దౌర్జన్యాలు చేసినా వాటిని పట్టించుకోకుండా తాము నియోజకవర్గ అభివృద్ధి గురించి మాత్రమే దృష్టి పెట్టామన్నారు. అదే మీరు చేసిన వాటికి ప్రతీకారం తీర్చుకోవాలని ఆలోచన వచ్చినా.. లేదా మీరన్నట్టు రాజకీయంగా చూడాల్సి వస్తే ఆ కథ వేరేలా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ఆధిపత్యం కోసం ఓ వైపు ప్రకాష్ రెడ్డి, ఇంకో వైపు గోరంట్ల మాధవ్ ప్రాకులాడుతున్నారని.. వారిలో వారికే పొసగక అంతర్గత కలహాలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న సంఘటనలు జరిగితే దానికి రాజకీయాల్ని ఆపాదించుకుంటూ అమాయక కార్యకర్తల్ని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న గొడవలు జరిగినా వాటిపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మీరు నోరు అదుపులో పెట్టుకోవాలని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు.

## బెలుగుప్పలో శ్రీ మంజునాథ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవము ఈ నెల 16 నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తామని మంజునాథ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమం మలయాళ పండితుడు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరున్మోహన్ తంత్రి పూజా కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నుంచి ధ్వజస్తంభ ప్రతిష్టాపన కోసం ధ్వజస్తంభము తీసుకురావడం జరిగింది ఈ ధ్వజస్తంభాన్ని శ్రీ మంజునాథ స్వామి భజన మండలి సభ్యులు పురవీధుల గుండా ఊరేగింపుగా దేవాలయమునకు తీసుకురావడం జరిగింది. ఈ ధ్వజస్తంభం ప్రతిష్ట ఫిబ్రవరి 16, 17వ తేదీలలో జరుగుతుందని, భక్తులు, గ్రామప్రజలు పాల్గొనాలని శ్రీమంజునాథ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తెలిపారు.

## గరుడ వాహనంపై రంగనాధుడు



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని తొండపాడు గ్రామంలో వేలసిన శ్రీ బొలికొండ రంగనా ధుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రంగనాధుడు గరుడ వాహనంపై దర్శనిమించారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి రంగనాధ స్వామిని ఉత్సవ విగ్రహా లను అర్చకులు రవికుమార్ చేతన్ వర్మ, లిఖిల్ వర్మ, నవీన్ కుమార్ ప్రత్యేకంగా అలంకరించారు. తెలవారుజామున నుండి స్వామి వేదమా త్రాలు మహామంగళహరతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఈఓ రామాంజినేయులు, మాజీ అలయ చైర్మన్ రంగస్వామి రెడ్డి యాదవ్, చిన్నరెడ్డి యాదవ్, మద్దిలేటి, ఆలయసిబ్బందిరామకృష్ణ బాలు పాల్గొన్నారు.

## ప్రశాంతి నిలయంలో యజ్ఞశాల నిర్మాణ పూజ..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేయనుండగా సోమవారం గణపతి పూజ, వాస్తు పూజ, నవగ్రహ పూజలు నిర్వహించారు. 2006లో ప్రశాంతి నిలయంలో అతిరుద్ర మహా యజ్ఞం జరగగా 20 సంవత్సరాలు తర్వాత శ్రీ సత్యసాయి ట్రస్టు శత జయంతి వేడుకలను పురస్కరించుకొని అతిరుద్ర మహాయజ్ఞం నిర్వహణకు సిద్ధం అయింది. 12 రోజులపాటు జరిగే అతిరుద్ర మహా యజ్ఞంకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున రుత్వికులు వచ్చే అవకాశం ఉంది. అందుకు సంబంధించి ట్రస్టు ఏర్పాట్లు వేగవంతం చేసింది.

## కల్లు గీత కులాల వారికి లాటరీ ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు..

▸▸ మొదటి పేజీ తరువాయి

చెందిన ప్రశాంత్ గౌడ్ కు దక్కింది. 91 నెంబర్ కు సంబంధించి ఈడిగ హనుమయ్యకు పరిగి మండలంలోని 92వ దుకాణం, ఈడిగ రంజితకు గోరంట్ల మండలం బూదిలి దుకాణం లాటరీ పద్ధతి ద్వారా దక్కింది. పెనుగొండ రూరల్ కు 93 వ దుకాణంకు కేవలం ఒక దరఖాస్తు రాగా, పెనుకొండ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన ఈడిగ కుమార్ షాపును దక్కించుకున్నారు. ధర్మవరం స్టేషన్ కు సంబంధించి 2 దుకాణాలకు గాను 5 దరఖాస్తులు రాగా, 89 వ దుకాణం ధర్మవరం సిద్దయ్య గుట్టకు చెందిన శ్రీశైలం పురుషోత్తం గౌడ్ లాటరీ పద్ధతి ద్వారా దక్కించుకున్నారు.94 వ దుకాణం తాడిమర్రికి సంబంధించి కేవలం 1 దరఖాస్తు మాత్రమే రాగా ఎర్రమల భాస్కర్ గౌడ్ షాపును దక్కించుకున్నారు. కదిరికి సంబంధించి 2 దుకాణాలకు 5 దరఖాస్తులు వచ్చాయి. 90 వ దుకాణం నల్లచెరువు మండలం ఓబిచర్ల గ్రామానికి చెందిన మనోహర్ కు లాటరీ పద్ధతి ద్వారా షాపు దక్కింది. 96 వ దుకాణం ఎన్పికుంట మండలం మేకల చెరువుకు చెందిన ఆదిమూలం సౌజన్య కు లాటరీ పద్ధతి ద్వారా షాపు దక్కింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ముని స్వామి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి గోవిందనాయక్,ఏఈఎస్ నరసింహులు,పుట్టపర్తి పట్టణ సీఐ సునీత, జిల్లాలోని ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## హనిమిరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయనులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హనిమిరెడ్డిపల్లి ప్రాథమిక



పాఠశాలలో డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1సంవత్సరం వయసు నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న విద్యార్థులకు, పిల్లలకు ఆల్బోండోజోల్ 400ఎంజీ మాత్రలు విద్యార్థులకు, పిల్లలకు భోజనం అనంతరం ఇవ్వడం జరిగింది. మండల పరిధిలోని అంగన్వాడి 43సెంటర్లకు, 34 ప్రాథమిక పాఠశాలలో, 3 ప్రైవేట్ పాఠశాలలో, జూనియర్ కాలేజ్, కేజీబీవీ పాఠశాలలో సోమవారం మాత్రలు ఇవ్వడం జరిగింది. మండలం టార్గెట్ 6547మంది గాను 6345 మందికి మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని, అంతేకాక ఈ కార్యక్రమంలో డాక్టర్ల విద్యార్థులకు చేతులు పరిశుభ్రంగా మరియు వ్యక్తిగత పరిశుభ్రతగా ఉండవలెనని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది వెంకటరమణ, విజయ్ కుమార్, సరోజ, వసంత, ప్రధానోపాధ్యాయులు హరిబాబు, ఎంఎల్హెచ్పి ఎర్రమ్మ ఏఎన్ఎం లు, ఎంపిహెచ్ఓ రవీంద్ర, ఆశ వర్కర్స్, టీచర్స్, అంగన్వాడి వర్కర్స్ మరియు మండలంలోని పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సూపర్వైజర్లు, ఎం ఎల్ హెచ్ పి ఎస్, ఏఎన్ఎంఎస్ ఎంపీహెచ్ఏ హెల్త్ అసిస్టెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఊరికి మాట ఇచ్చాం, మాట నిలబెట్టుకుంటాం.. హస్తినకు వెళ్లిన ఎమ్మెల్యే కాలవ



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ఊరికచ్చిన మాట నిలుపుకోడా నికి తన వంతు సహాయ సహకారం గా ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు దేశ రాజధాని ఢిల్లీ కి పయనమయ్యారు. తనకున్న పరిచయాలతో గ్రామ సమస్యకు ఓ చక్కటి పరిష్కార మార్గం చూపడానికి ప్రయత్నిస్తున్నారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగళ్లి రాజులతో కలసి సోమవారం ఢిల్లీలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఛైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ కు వినతిపత్రం సమర్పించారు. ఆయన వెంటనే స్పందిస్తూ... బెంగళూరు రీజినల్ ఆఫీస్ అధికారితో చరవాణిలో మాట్లాడారని ఎమ్మెల్యే కాలవ వివరించారు. ప్రజల అవసరాల దృష్ట్యా సంబంధిత ఫ్లై ఓవర్ నిర్మాణం డిజైనింగ్ లో అవసరమైన మార్పులు చేస్తూ సవరణ నివేదిక పంపాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజా సమస్యను ఆయన ఎంతో ఆసక్తిగా వినడంతో పాటు వెను వెంటనే చర్యలకు ఆదేశించడం పట్ల ఛైర్మన్ కు ఎమ్మెల్యే కాలవ కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి క్షేత్ర దర్శనం మహా పాప వినాశనం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ప్రథమ వార్షికోత్సవాలు పురస్కరించుకొని సర్వాంగంగా సుందరుడు సృష్టి లయకారుడు ఆది ఆదిదేవుడు అయిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని మొదటి రోజు ఆలయలో మొదటి వార్షికోత్సవ పురస్కరించుకొని అత్యంత సుందరంగా రమణీయంగా కనుల పండుగగా, పూల అలంకరణ, విద్యుత్ కాంతులతో జరుగుతుందని తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులు తెలిపారు. ఆలయ కర్త ధర్మకర్త ఇంటి నుండి స్వామి అమ్మవార్లకు నూతన వస్త్ర సమర్పణలు పూర్ణకుంభ సమ్మేళనం సన్నాయి వాయిద్యాలతో దేవాలయమునకు విచ్చేసి విశేష పూజ కార్యక్రమాలు ప్రారంభించబడినది. విశ్వక్సేన ఆరాధన పుణ్యాహ వాచనం రక్షాబంధనం అనంతరం అగ్ని ప్రతిష్ట విశేష మూల మంత్ర హవనం దాన్యాధివాసం జరిగాయి. 12.2.25న శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి మహా సుదర్శన హెూమం మ.4 గంటలకు లక్ష్మీనారాయణ స్వామి శాంతి కళ్యాణ మహెూత్సవం, గరుడ వాహన సేవలో స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం, ఊరేగింపు అత్యంత వైభవంగా జరుగునని, కావున భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## వాటర్ ట్యాంకు ప్రారంభం





**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్సీ)లో బేల్దారి షేక్షావలి ఉచితంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ను సోమవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. దాతలు ముందుకు వచ్చి తమవంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. రోగుల సౌకర్యార్థం వాటర్ ట్యాంకు ఉచితంగా నిర్మించిన బేల్దారి షేక్షావలిని వారు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి సత్కరించారు.

**ఆలయంకు భూమి పూజ :** కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వినాయక దేవాలయం ఏర్పాటుకు సోమవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ, వైద్యులు భూమిపూజ నిర్వహించారు. ఆలయాన్ని దాతల సహకారంతో త్వరితగతిన పూర్తి చేస్తామని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్ పేర్కొన్నారు. అలాగే ఆసుపత్రికి వచ్చే వారికి ఆహ్లాద కరమైన వాతావరణంను కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## గత ఐదేళ్లలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా..రోడ్లు వేయలేదు

### కూటమి ప్రభుత్వం వచ్చాకే రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి

### అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యలు

### రుద్రంపేటలోని విశ్వశాంతి నగర్ లో సీసీ రోడ్డుకు భూమి పూజ

### 6 నెలల్లో 4 పంచాయతీల్లో 6 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్న ఎమ్మెల్యే

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** గత ఐదేళ్ల వైసిపి పాలనలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా, రోడ్డు వేయాలన్న ఆలోచన చేయలేదని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. ఇవాళ రుద్రంపేట పంచాయతీలోని విశ్వశాంతి నగర్ లో సీసీ రోడ్డుకు ఆయన భూమి పూజ చేశారు. 20 లక్షల జడ్పీ నిధులతో ఈ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అధికారులు, స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 6నెలల్లో 4పంచాయతీల్లో 6కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గతంలో ఈ రోడ్డు గురించి వైసిపి నాయకులు పట్టించుకున్న పాపన పోలేదన్నారు. అంతే కాకుండా రుద్రంపేట-తగరకుంట మార్గంలో గత ఇదేళ్లలో అనేక



రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేశామన్నారు. కేవలం 6నెలల్లోనే రోడ్డు పూర్తి చేసినట్లు వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులు నాణ్యతగా ఉండాలని సంబంధిత కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీలు, చెట్ల పెంపకం వంటివి కూడా చేయాలన్నారు. రుద్రంపేట పంచాయతీని ప్రగతి వైపు నడిపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో దివాకర్, టిడిపి నాయకులు భక్తవత్సలం నాయుడు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, బోయపాటి బాలప్ప, రుద్రంపేట పంచాయతీ టిడిపి అధ్యక్షుడు ఎస్ఎం భాష, మారుతి కుమార్ నాయుడు, నాగభూషణం, జయరాం నాయక్, వడ్డే వెంకటరాముడు, దాదు, కదిరప్ప, గోపాల్ గౌడ్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ రంగనాథ స్వామి ఉత్సవాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో వెలిసిన శ్రీ రంగనాథ స్వామి ఉత్సవాలు మంగళవారం, బుధవారం రెండు రోజులు ఘనంగా నిర్వహిస్తామని కార్యనిర్వహణ అధికారి, గ్రామ ప్రజలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వస్తిశ్రీ శాలివాహన శకము 1946 చంద్ర మానేన శ్రీ క్రోధి నామ సంవత్సరం మాఘ మాసం శుక్లపక్షం మంగళవారం మరియు బుధవారం రెండు రోజులు ఘనంగా కళ్యాణోత్సవాలు జరుగుతాయని అందులో భాగంగా బుధవారం శ్రీదేవి, శ్రీ భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణ ఉత్సవం మరియు ఉత్సవ ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని కావున భక్తాదుల అందరూ పాల్గొని శ్రీ స్వామివారి కృప పాత్రులు కావాల్సిందిగా కోరుచున్నామన్నారు. కార్యక్రమాలు వివరాలు 11 వతేదీ మంగళవారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ తదుపరి గణపతి పుణ్యా:నాంది. నవగ్రహారాధన, ధ్వజస్థంభ, అభిషేకం ,మంగళహారతి నిర్వహించబడునని సాయంత్రం మూడు గంటలకు గణపతి నవగ్రహహెూమం, శ్రీదేవి, శ్రీ భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి పూర్ణహుతి సాయంత్రం ఐదు గంటలకు అన్న సంతర్పణ, నిర్వహించబడునని, 12వ తేదీ బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు శ్రీదేవి, శ్రీ భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవము జరుగును. సాయంత్రం 6 గంటలకు ఉత్సవ ఊరేగింపు నిర్వహించబడును. కావున భక్తులందరూ విరివిగా పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కార్యనిర్వహణాధికారి, గ్రామ ప్రజలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు కోరుచున్నారు.

## పసుపు కుంకుమ డబ్బులు దుర్వినియోగంపై విచారణ చేపట్టండి



**పామిడి, మేజర్ న్యూస్ :** టీడీపీ ప్రభుత్వ హయాంలో 2019లో డ్వాక్రా మహిళా సంఘాలకు అందజేసిన పసుపు కుంకుమ పథకం డబ్బులు దుర్వినియోగంపై విచారణ జరపాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని డీఆర్డీఏ వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం ఏపీఎం నల్లప్పకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2019 సంవత్సరంలో పసుపు కుంకుమ సంక్షేమ పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలలోని అందరు మహిళలకు ఒక్కొక్కరికి రూ. 10వేలు రాష్ట్ర ప్రభుత్వం అందజేసింద న్నారు. అయితే చనిపోయిన డ్వాక్రా సంఘాల మహిళలు, సంఘాలలో చేర్పులు మార్పులు జరిగిన మహిళల డబ్బులు అప్పటి గ్రామ అనిమేటర్, సీసీ కుమ్మక్కై దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈ డబ్బులు లబ్ధిదారులకు అందక, ప్రభు త్వానికి జమ కాకుండా వారి జేబులలోకి చేరాయని మండిపడ్డారు. విచారించి వా రిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామాంజనేయులు యాదవ్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీ పై కాలనీ ప్రజలతో ఆరా

### సదా శివన్ కాలనీలో పౌరసరఫరాల అధికారుల పర్యటన

### వచ్చే నెల నుంచి కాలనీలోనే ప్రజలకు రేషన్ పంపిణీ చేసేందుకు చర్యలుబి ఇన్చార్జి డిఎస్ఓ



సూర్య ఎఫెక్ట్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ సదాశివన్ కాలనీ ప్రజలు రేషన్ సరుకుల కోసం పడుతున్న ఇబ్బందులపై సూర్య దినపత్రికలో సోమవారం 'కిలోమీటర్ నడిస్తేనే ఆ కాలనీ ప్రజలకు రేషన్ సరుకులు" అనే కథనం ప్రచురితమైంది. దీనిపై జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జ్ అధికారి జగన్మోహన్ రావు, సిఎస్డిటి ఇంతియాజ్ అహ్మద్, ఉద్యోగులతో కలిసి సదాశివన్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి డిఎస్ఓ జగన్మోహన్ రావు కాలనీ ప్రజలు, మహిళలతో రేషన్ సరుకుల కోసం పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కాలనీ ప్రజలు కూడా దాదాపు కిలోమీటర్ నడుచుకుంటూ వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందని, గతంలో కాలనీలోనే వెహికల్ ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేసేవారని ఇన్చార్జి డీఎస్ఓ కు వివరించారు. ఆయన స్పందిస్తూ రేషన్ సరుకుల కోసం సదాశివన్ కాలనీవాసులు కిలోమీటర్ నడుచుకుంటూ వెళ్లి తెచ్చుకోవడం వాస్తవమేనని,ప్రస్తుతం ఈనెల రేషన్ సరుకులు పంపిణీ అక్కంపల్లి పంచాయతీలో ముగిసిందని, వచ్చే నెల నుంచి కాలనీ ప్రజలకు ఎండియు వెహికల్ ద్వారా ఇక్కడికే వచ్చి రేషన్ సరుకులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఇన్చార్జి డిఎస్ఓ జగన్మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ ఫక్రుద్దీన్, ఎండియూ ఆపరేటర్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిశుభ్రత వాతావరణం చాలా అవసరం

### జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** విద్యార్థులకు పరిశుభ్రత వాతావరణం చాలా అవసరమని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని టైలర్స్ కాలనీలో ఉన్న ప్రకాశం మున్సిపల్ హై స్కూల్ నందు శనివారం జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరికి పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ భోజనం చేయడానికి ముందు శుభ్రంగా కాళ్లకృత్యాలు తీర్చుకున్న తర్వాతనే భోజనం చేయాలని సూచించారు. అలాగే మంచి చదువులు చదివి తమ లక్ష్యాన్ని సాధించాలన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అలాగే చదువుతోపాటు ఆటపాటలు కూడా మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని వాటిని కూడా ఒక భాగంగా ఎంచుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులకు ప్రతిరోజు పరిశుభ్రత, క్రమశిక్షణపై అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు నులిపురుగుల నివారణ కు ఆల్ బెండజోల్ మాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1 నాగరాజు,-2 రామ గోవిందరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కౌన్సిలర్లు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే జరిమానాలు విధిస్తాం

**- పట్టణ సీఐ నారాయణరెడ్డి**



కదిరి మేజర్ న్యూస్: పట్టణంలోని రోడ్లపై తోపుడు బండ్ల వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్ లకు, ఇతర చిరు వ్యాపారులతో సోమవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద సిఐ నారాయణరెడ్డి సమావేశపరిచారు. సమావేశం లో సిఐ నారాయణ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య నెలకొంటుందని, ఉదయం, సాయంత్రం ఈ సమస్య ఎక్కువగా ఉన్నట్లు సిఐ తెలిపారు. పట్టణములోని సుమారు 200 మంది తోపుడు బండ్ల వ్యాపారులకు, ఆటో డ్రైవర్ లకు, టాక్సీ డ్రైవర్ లకు, ఇతర చిరు వ్యాపారులకు కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ నందు మీటింగ్ పెట్టుకొని వారికీ కదిరి పట్టణంలో వారి వలన ఎటువంటి ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పోలీస్ లకు సహకరించాలని, అంతే కాకుండా ఇక మీదట వారి వలన ఇక మీదట కదిరి పట్టణములో ట్రాఫిక్ కు అంతరాయం, ఇబ్బంది కలిగితే అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకొని వారి పై తగిన కేసులు రిజిస్టర్ చేసి వారిని కదిరి కోర్టుకు ముందు హాజరు పరచడం జరుగుతుందని సిఐ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో ఏఎన్నార్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



శింగనమల,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలను విజయవాడ నగరంలోని మన కళ్యాణ వేదికలో నిర్వహించడం జరిగింది.విశ్వం ఎడ్యుటెక్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలను విశ్వం ఎడ్యుటెక్ సంస్థ సీఈఓ హరిచరణ్, రాయలసీమ జోనల్ మేనేజర్ శివాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అబాకస్ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 975 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నట్లు వారు తెలియజేశారు. ఈ అబాకస్ పోటీలలో ఏఎన్ఆర్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు .అబాకస్ సీనియర్ విజువలైజేషన్ విభాగంలో శింగనమల మండల సూర్య రిపోర్టర్ రాము యాదవ్ కుమారుడు 5వ తరగతి విద్యార్థి బి.రవి వరుణ్ యాదవ్ కన్సలేషన్ ప్రైజ్ సాధించగా,స్టార్ జూనియర్స్ విభాగంలో శింగనమల టివి5 రిపోర్టర్ బెస్త బాలరాజు కుమార్తె రెండవ తరగతి విద్యార్థిని బి. భాగ్యోదయ స్టార్ ఛాంపియన్ షిప్ ప్రైజ్ సాధించినట్లు ఎఎన్ఆర్ స్కూల్ కరస్పాండెంట్ వై.ఆంజనేయ రెడ్డి తెలియజేశారు. బహుమతులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు , ఏఎన్ఆర్ స్కూల్ యాజమాన్యం , సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



పరిగి మేజర్ న్యూస్:మండలంలోని మోద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్వరూపరెడ్డి నవీన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కూటమి ప్రభుత్వం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వరూపరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాలలోని విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు ఆమె తెలిపారు. దీని ద్వారా పిల్లల్లో రక్తహీనత తగ్గుతుందని తద్వారా పిల్లలు చాలా చురుకుగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. డాక్టర్ నవీన మాట్లాడుతూ 19 ఏళ్లలోపు పిల్లలపై నులిపురుగులు తీవ్ర ప్రభావం చూపుతాయి. నులిపురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి. 1 - 2 ఏండ్ల పిల్లలు 200 మిల్లీ గ్రాముల మాత్రలు, ఆపైబడిన వారు 400 మిల్లీ గ్రాముల మాత్రను వేసుకొని బాగా నమలాలి. కడుపులో నులి పురుగులు ఉంటే మాత్రలు వేసుకున్న తర్వాత ఒకటి రెండు రోజుల్లో మల విసర్జన ద్వారా బయటకు వస్తాయి. వీటిని ప్రతి ఆరునెలలకోసారి వేసుకోవడం వల్ల నులిపురుగులు తగ్గిపోతాయి అని తెలిపారు.

## పశువుల యజమానులకు చెక్కుల పంపిణి



మడకశిర, మేజర్ న్యూస్ : నియోజకవర్గ వ్యాప్తంగా చిరుత దాడిలో పశువులు, గొర్రెలు, మేకలు నష్టపోయిన ముగ్గురు రైతులకు ఆర్థిక సహాయంగా జిల్లా కలెక్టర్ చేతన్, ఎమ్మె ల్యే ఎమ్మెస్ రాజుఅదేవిధంగా తెదేపా మాజీ ఎమ్మెల్సీగుండుమల తిప్పేస్వామి కలిసి రైతు లకు చెక్కులను పంపిణీ చేశారు. స్థానిక పట్టణం లోని సోమవారం తహసీల్దార్ కార్యాల య ఆవరణలో వ్యవసాయ గోడౌన్ లో అధికారులు ఏర్పాటు చేసిన పీజీఆర్ఎస్ కార్యక్ర మం అనంతరం చిరుత దాడిలో చనిపోయిన పశువులు, గొర్రెలు, మేకల యజమానులైన తిమ్మప్ప, రంగనాథ్, నారాయణప్ప అనే ముగ్గురు రైతులకు 28 వేల రూపాయల విలువ గల చెక్కులను వారు పంపిణి చేశారు . ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి, మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పే స్వామి, సంబంధిత అధికారులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండిపోతున్నాయంటూ విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు రైతుల ధర్నా

**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని హెచ్. డి. హళ్లి విద్యుత్ సబ్ స్టేషన్ ముందు సోమవారం విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలంటూ రైతులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఐదేళ్ల నుంచి వ్యవసాయానికి కేవలం 6 గంటలే విద్యుత్ త్రీఫేస్ ఇస్తున్నారని అది కూడా ఓల్టేజ్ 200 లోపే ఉండడంతో కొందరివి మోటార్లు రన్ కావడంలేదని దీంతో చేతికి వచ్చిన పంటలు ఎండిపోతున్నాయని ఎన్ని సార్లు స్టేషన్ ముందు ధర్నా చేసిన పట్టించుకోనే నాథుడే కరువయ్యారని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో అగళి,ఇనగలూరు, రామనపల్లి, మధుడి హెచ్. డి. హ ళ్లి. విద్యుత్ సబ్ స్టేషన్లు ఉన్నాయి. మండలంలో ఎక్కడా లేని విద్యుత్తు సమస్య కేవలం హెచ్ డి హళ్ళి పంచాయతీ రైతులకే ఎందుకు ఇలా లో ఓల్టేజ్ సమస్య వస్తున్నదని ఏడి రవి ప్రసాద్ తో రైతులు వాగ్వివాదం చేసుకున్నారు. హెచ్ డి హళ్లి విద్యుత్ సబ్ స్టేషన్ కు సంబంధించి హెచ్. డి. హళ్లి పంచాయతీలో సుమారు 550 వ్యవసాయ బోర్ సర్వీసులు ఉన్నాయి. ఈ స్టేషన్ నుంచి పి. బ్యాడిగెర పీడరు, హెచ్ డి హళ్లి పీడరు,ఇరిగేపల్లి పీడరు, ఇండస్ట్రియల్ క్వారీ ఫీడర్లు 4 ఫీడర్లలో విద్యుత్ సరఫరా అవుతున్నది. విద్యుత్ సబ్ స్టేషన్ లో 10.2 ఓల్టేజి ఉంటుందన్నారు. దీంతో చివర ఉన్న బోర్లకు వోల్టేజి 200 లోపే వస్తుండడంతో మోటర్లు రన్ కావడం లేదు. దీంతో రైతులు పెట్టిన పంటలు మొక్కజొన్న, రాగి, వక్క తోటలు, మల్బరీ, పత్తి,దోసకాయ, కలంగడి, కనకాంబరం,మల్లె,గులాబి పూల తోటలు, మామిడి తోటలు, కాయగూరలు ఆకుకూరలు తదితర పంటలకు నీరు పెట్టలేక ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు. కేవలం 6 గంటలే త్రీఫేస్ ఇస్తున్నారని అది కూడా నిరంతరంగా ఇవ్వకుండా గంట, అరగంట



ఇస్తున్నారని రైతులు అధికారులపై మండిపడ్డారు. పెట్టిన పెట్టుబడులు అందక ఆర్థికంగా చాలా నష్టపోతున్నామని దీనికి తోడు లో ఓల్టేజ్ సమస్యతో మోటర్లు కాలీ పోతున్నాయని,వేలకు వేలు పోసి మోటార్ల మరమ్మతు చేయించాలో లేక పంటలకు పెట్టుబడులు పెట్టాలో తెలియక దిక్కుతోచడం లేదంటున్నారు. మండలానికి 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ అవసరం ఉన్నదని, జంబుల బండ నుంచి వచ్చే 33 కెవి లైన్ ఇన్కమింగ్ సప్లయ్ చాలా తక్కువ వస్తుందని రైతులు తెలిపారు. ఇందుకు స్పందించిన ఏడి రవి ప్రసాద్ వారం రోజుల లోపు మీ పంచాయతీలో లో ఓల్టేజీ సమస్యకు పరిష్కారం చూపుతామని రైతులకు హామీ ఇచ్చారు. దీంతో రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామకృష్ణప్ప, సర్పంచ్ రామకృష్ణప్ప, ఏ.డి.రవి ప్రసాద్ రోళ్ళ ఏ.ఇ.నిజాముద్దీన్, లైన్మెన్ ఉమాపతి, ఈరే గౌడ, రైతులు శివలింగప్ప నరసింహరాజు, తిప్పేస్వామి, అశ్వత్, కుమార్,మంజునాథ్, లక్ష్మీనారాయణ,వీరభద్రప్ప శివప్ప దేవరాజు భూతన్న ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేసిన ఎంపీడీవో

**నంబుల పూలకుంట, మేజర్ న్యూస్:** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలం లోని కస్తూర్బా స్కూ లు లో సోమవారం విద్యార్థినులకు నులి పురుగులు నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను ఎంపీడీవో అంజనప్ప, వైద్యాధికారి ఆనంద్ వర్ధన్ లు మింగించడం జరిగింది. నులిపురుగుల నిర్మూలన పై అవగాహన కార్యక్రమంలో బాగంగా పిల్లలు ఆరోగ్యవంతమైన జీవనం కోసం నులిపురుగుల నిర్మూలన ఎంతో అవసరమని, పిల్లలు రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక మానసిక ఎదుగుదల లోపాలు నివారించవచ్చునని, నీరసం ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు విరేచనాలు, బరువు తగ్గడం మొదలగు వాటి బారిన పడకుండా ఉండేదరని తెలియ పరచుచు గోళ్ళను చిన్నవిగా, శుభ్రముగా ఉంచుకొనవలెనని, పరిసరాలను శుభ్ర ముగా ఉంచుకొనవ లెనని, సూచించడం జరిగింది. బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయరాదని, ఎప్పుడు మరుగుదొడ్డిని ఉపయోగించి తగు జాగ్రత్తలు పాటించి ఆరోగ్య వంతమైన జీవనము సాగించాలని



తెలియపరిచారు, ఈ కార్యక్రమము 1-19 సంవత్సరముల వయసు గల పిల్లలం దరికి అంగన్వాడీ కేంద్రంలో, అన్ని పాఠశాల యందు, అన్నికళాశాలల యందు నేటి నుండి 19వ తేదీ వరకు మాత్రలు వేయుదరని తెలియపరచడమైనది. ఈ కార్యక్రమములో ఈ ఓ ఆర్ డి మాధవ రెడ్డి ,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రిహానా, ఏఎన్ఎం శంకరమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : రైతు సంక్షేమమే ప్రభు త్వ ధ్యేయమని పుట్ట పర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం రైతులకు 40 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లా డుతూ రైతులకు ఉచితంగా 9 గంటలు వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందజేస్తు న్నామని తెలిపారు. అడిగిన ప్రతి రైతుకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేస్తామని వెల్లడిం చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాల నలో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయా రైందని పేర్కొన్నారు. కనీసం రైతులకు సక్రమంగా విద్యుత్తు సరఫరాను కూడా అందించ లేకపోయారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు డ్రిప్పు స్పింకర్లతో పాటు ట్రాన్స్ఫార్మర్లను అందించిన విష యాన్ని మాజీ మంత్రి గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో ఓడి చెరువు నల్లమాడ ,అమడగూరు మండలాల రైతులు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అల్బెండ జోల్ మాత్రతో పిల్లల ఆరోగ్యానికి రక్షణ

హిందూపురం మేజర్ న్యూస్:-చిన్న పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం అల్బెండజోల్ మాత్ర వారి ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తుందని 12 వ వార్డు కౌన్సిలర్ రహమత్ బీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మోడల్ కాలనీలోని 12 వ వార్డులో ఉన్న అంగన్వాడి సెంటర్,ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో సోమవారం నులిపురుగుల నివారణ కోసం పిల్లలకు అల్బెండ జోల్ మాత్రలు వేసే కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ పిల్లలకు అల్బెండ జోల్ మాత్రలు వేసి ఆరోగ్య పరిరక్షణ కోసం పలు విషయాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఉర్దూ స్కూల్ హెడ్మాస్టర్ హబీబా, అంగన్వాడీ టీచర్లు భారతి, త్రివేణి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురు నిందితులు అరెస్ట్

**-ముత్యాలమ్మ గుడి హుండీ దొంగతన కేసులో..**
**దొంగిలించిన సొత్తు స్వాధీనం..**
**-ఒక బైకు మూడు సెల్ ఫోన్లు...**
**-రూ,1,70,712 నగదు స్వాధీనం..**
**-వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి..**
**-సి ఐ ఎస్ఐ ను అభినందించిన డి.ఎస్.పి..**





**రామగిరి మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 3 వ తేదీ రాత్రి 11:00 గంటలకు, రామగిరి మండలం, నసనకోట గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు హుండీ దొంగతనం జరిపారు. ఈ సంఘటన లో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేస్తూ , వారి నుండి ఒక మోటార్ సైకిల్, మూడు సెల్ ఫోన్లు 1,70,712 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ గారు వెల్లడించారు. సోమవారం డిఎస్పి కార్యాలయంలో సిఐ శ్రీధర్, ఎస్సై సుధాకర్ యాదవ్ తో కలిసి డీఎస్పీ హేమంత్ కుమార్ విలేకరుల సమావేశంలో ఈ కేసు వివరాలను తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 4, 2025 ఉదయం 5:00 గంటలకు ఆలయ కార్యనిర్వహణాధికారి , రామగిరి పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్‌కు సమాచారం అందించారు. వెంటనే సబ్-ఇన్స్పెక్టర్ జి. సుధాకర్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని, విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.సత్య సాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ధర్మవరం డీఎస్పీ పర్యవేక్షణలో రామగిరి సీఐ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. దర్యాప్తు ప్రక్రియ...ఫింగర్‌ప్రింటింగ్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ సహాయంతో కేసును పరిశీలించారు. సీసీటీవీ పుట్టే సేకరించి సాంకేతిక ఆధారాలను విశ్లేషించారు. ఫోరెన్సిక్ మరియు ఇంటెలిజెంట్ సమాచారాన్ని సేకరించారు.

నిందితుల్ని పట్టుకున్న విధానం:దొంగతనం కేసు పై ప్రత్యేక దర్యాప్తు చేపట్టి పోలీసులు నిందితులను కర్ణాటక సరిహద్దు వద్ద ఉన్న సమాచారాన్ని అందుకున్న పోలీసులు ఎం.సి. పల్లి క్రాస్ వద్ద ముగ్గురు దొంగలను అరెస్టు చేయడంతో పాటు వారు దొంగలించిన సత్తు ను స్వాధీన పరచుకున్నారు. రామగిరి పోలీస్ బృందం వేగంగా, సమర్థంగా వ్యవహరించడం వల్ల ఈ కేసు విజయవంతంగా ఛేదించబడింది. నిందితులను న్యాయస్థానానికి హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించగా, తదుపరి దర్యాప్తు కొనసాగుతోందిఅధికారులను సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ ..చోరీ కేసును చాకచక్కగా టెక్నాలజీ సాంకేతికపరంగా నిందితుల ఆచూకీ కనుగొని అరెస్టు చేయడంలో కీలకంగా వ్యవహరించిన రామగిరి సీఐ శ్రీధర్ ,ఎస్సై సుధాకర్ యాదవ్, సిబ్బంది సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ, సాగర్ బాబు, హర్షవర్ధన్ రాజు ,దామోదర్, వెంకటేష్, రాజప్ప ,శేఖర్, వేణుగోపాల్ రెడ్డి లను జిల్లా ఎస్పీ అభినందిస్తూ రివార్డులు ప్రకటించారు.

# భక్తిశ్రద్ధలతో లక్ష్మీనరసింహుడి ధ్వజారోహణ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలంలోని మల్లాపురం గ్రామసమీపంలో వెలిసిన శ్రీలక్ష్మీనవనరసింహాస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయకమిటి గౌరవాధ్యక్షులు శ్రీరామమూర్తి స్వామిజీ, ఆలయ అర్చకులు సుబ్రమణ్య స్వామి మరియు వేద పండితులు హరిప్రసాద్, భరద్వాజ్ ఆధ్వర్యంలో శ్రీస్వామి వారికి ఉదయం సుప్రభాతసేవ, పంచా మృతాభిషేకం, నైవేద్య పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ముందు భాగంలో వున్న ధ్వజస్థంభం వద్ద క్షేత్ర మూలవిరాట్ పరివారదేవత సహిత పంచామృతాభిషేకం, శ్రీభాగవత్ వాసుదేవ పుణ్యాహము, రక్షాబంధన తో ధ్వజారోహణ గావించి అంకురార్పణ, కళశ స్థాపనారాధన మరియు బేరితాడన మహామంగళహారతి చేశారు.





అనంతరం తీర్థప్రసాద వినియోగం చేశారు. స్వామి వారి ధర్శనానికి తరలి వచ్చిన భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి కల్పించారు. సాయంత్రం 6 గంటలకు నిత్యారాధన, అగ్నిప్రతిష్ట విశ్వక్సేన వాస్తు హెూమాలు, పరివార హెూమాలు, నిత్యబలిహరణ, సాయంసేవారాధన అనంతరం స్వామి వారి కళ్యాణోత్సవం లో భాగంగా నిశ్చయతాంబూలం స్వీకరించి, మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి అధ్యక్షుడు బీఎన్ తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు ధర్మన్న, కార్యదర్శి గురురాఘవేంద్ర ప్రసాద్, కోశాధికారులు నరసింహులు, సత్యనారాయణ, అకౌంటెంట్ ఎం. వెంకటేశులు, ప్రచార కార్యదర్శి కమలాక్షుడు, సభ్యులు గురునాథ్ రెడ్డి, రామిరెడ్డి, మెచ్చిరి వెంకటరెడ్డి, ఆంనద్ రెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ పూజల్లో ఆర్బన్ సీఐ జయానాయక్ కుటుంబసభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**నేడు కళ్యాణోత్సవం..**

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం 11.45 గంటల నుండి 12.15 గంటల మధ్య అభిజిత్ లగ్నంలో శ్రీ లక్ష్మీనవనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు శ్రీ రామ్మూర్తి స్వామీజి తెలిపారు. ఈ కళ్యాణోత్సవం సందర్భంగా ఉచిత సామూహిక వివాహాలు కూడా జరుపనున్నట్లు తెలిపారు. అంతకు ముందు ఉదయం 6 గంటల నుండి స్వామి వారి సుప్రభాత సేవ, నిత్యారాధన మండలదీక్షా హెూమం, దీక్షామాలాధారణ కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు.

## ఆల్బెండ జోల్ మాత్రల పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల గోరంట్ల నందు కళాశాల ప్రిన్సిపల్స్ విజయలక్ష్మి భక్తవత్సలం ల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా కళాశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ పిఓలు ఆజాద్, రఘునాథ రెడ్డి, బాల మోహన్ మరియు కళాశాల అధ్యాపకులు ఆర్షియా, సుహాసిని తదితరులు ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## శివాలయంలో శివుడి విగ్రహ ప్రతిష్ట

**- హాజరైన మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం శాసనకోట గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో శివుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆలయ ధర్మకర్తలు గ్రామస్తుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ పాల్గొన్నారు. అలాగే మల్లాపల్లి గ్రామంలో రాధాకృష్ణ కళ్యాణ మండపం పక్కన నిర్మించిన శివుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి నిర్వాహకులు మల్లాపల్లి సర్పంచ్ సోదరులు మరియు గ్రామస్తులు ఆహ్వానం మేరకు హాజరై పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి, గోరంట్ల మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ట నిర్మాణ పనులు పరిశీలన



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మెయిన్ బజార్ నందు ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ట కోసం ఇటీవల మంత్రి సవితమ్మ పూజ చేసిన విషయం విధితమే. సోమవారం తెదేపా సీనియర్ నాయకుడు మాధవ నాయుడు అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ కార్యదర్శి వీరాంజనేయులు, మాజీ ఎంపీటీసీలు అక్బర్, చంద్రశేఖర్, చెన్నకేశవులు, పిచ్చి కల రెడ్డి, డీలర్లు ఉమాశంకర్, సిద్ధన్న, ఆదిశేషు, స్కూల్ కమిటీ చైర్మన్, సురేష్, గోపాల్, రుద్ర ప్రసాద్, బోయ ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్ పేటలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పామిడి, మేజర్ న్యూస్** మండలంలోనిఖాదర్ పేట గ్రామంలో ప్రభుత్వ కందులకొనుగోలు కేంద్రాన్ని సోమవారం మండల వ్యవసాయాధికారిణి లీనావసుంధర, తెలుగు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి వైస్ ఎంపీపీ కాయల మహేష్, ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతాం గానికి బాసటగా నిలిచిందన్నారు. మార్కెట్లో కంటే ఎక్కువకే కందులను కొనుగోలు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఒక్కొక్క క్వింటా రూ.7550ల ప్రకారం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకూ మండల వ్యాప్తంగా 214 మం ది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. సర్పంచు సుశీలమ్మ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు జింకల సంజీవకుమార్, టీడీపీ మండల కన్వీనర్ ముస లిరెడ్డి, నాయకులు రామాం జనేయులుయాదవ్, రమణ, శివశంకర్, సోమనాథ్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం శుభ్రంగా ఉండటానికి ప్రయత్నించండి..

**-ఎమ్మెల్యే పల్లె సింధూర**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** విద్యార్థిని విద్యార్థులు నిత్యం శుభ్రంగా ఉండడానికి ప్రయత్నించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలంటే నిత్యం శుభ్రంగా ఉండడానికి ప్రయత్నించాలన్నారు. పిల్లల ఆరోగ్యవంతమైన జీవనం కోసం నులిపురుగుల నిర్మూలన ఎంతో అవసరమని, పిల్లలు రక్తహీనత -పోషకాహార లోపం -శారీరిక మానసిక ఎదుగుదల లోపాలు నివారించవచ్చునన్నారు. పరిశుభ్రమైన నీటిని తాగాలని, తరచూ పరిశుభ్రంగా ఉండడానికి ప్రయత్నించాలన్నారు. నేటి నుంచి 17వ తేదీ వరకు అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు



ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి నివేదిత, వైద్యులు జోష్ణ, ముని చంద్రిక, సౌమ్యతోపాటు సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదులపై విచారించి న్యాయం చేయండి - ఎస్పీ



**-జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 58 పిటీషన్లు**

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్ల పై చట్టపరిధిలో విచారించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ నేతృత్వంలో చేపట్టారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 58 పిటీషన్లు వచ్చాయి. వృద్ధులు వికలాంగులు నడవలేని వారికి మరియు మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అర్జీలను పరిశీలించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, ఆన్లైన్ మోసాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఏఆర్డిఎస్ పి శ్రీనివాసులు, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

# పారదర్శకంగా పని చేస్తాం- ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**- అవినీతి అధికారుల భరతం కూడా పడతాం**

**- ఆ మీ సేవలో అడ్డగోలు వసూలు**

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :-

మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ,ఆర్డీఓ కేశవ నాయుడు పాల్గొన్నారు.

ప్రజల నుండి నేరుగా దాదాపు 430 అర్జీలు స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలకు వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని అధికారులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూ సమస్యల అర్జిలే ఎక్కువే.గత ప్రభుత్వంలో ప్రభుత్వ భూములను కూడా అక్రమించుకోవడం చూశాం.పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పనిచేస్తాం.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల మద్యలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే నేరుగా మండల స్థాయి అధికారుల తోపరిష్కార వేదిక.గ్రామాలలో సిసి రోడ్లు ,భూముల సమస్యలు రహదారి సమస్యలను వెంటనే పరిష్కారం చూపాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అధికారులతో ప్రణాళికలు వేస్తున్నామన్నానిమండల కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మించాలని అర్జి ఇచ్చారు.ఇచ్చిన హామీ ప్రకారం అంబేద్కర్ భవనం నిర్మించి తీరుతాం అన్నారు.గత ప్రభుత్వంలో ప్రజలు ఎమ్మెల్యే ను నేరుగా కలవలేకపోయం అన్నారు.కానీ ఇప్పుడు ప్రజలే వచ్చి వారి సమస్యలు నేరుగా తెలియజేస్తున్నారు అన్నారు.ప్రతి గ్రామంలోను సీసీ రోడ్లు నిర్మించాం.కూటమి నాయకుల మీద చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

**-అవినీతి అధికారుల భరతం పడతాం**

రైతుల్ని ఎక్కువగా ఇబ్బంది పెట్టే ఆ రెవెన్యూ అధికారుల భరతం పడతామని, ప్రతి ఒక్కరికి పారదర్శకంగా పనిచేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతోంది అయితే కొందరు నాయకులతో కలిసి కొందరు రెవిన్యూ ఉద్యోగులు తప్పుదోవ పట్టిస్తున్నారని హెచ్చరించారు.

**-ఆ మీ సేవలో అడ్డగోలు వసూలు**

మండల కేంద్రంలోని సుబ్బరాయుడు మీసేవ కేంద్రంలో అడ్డగోలుగా వసూలు చేస్తున్నారని. ఒక్క మీసేవకు సంబంధించి 50 రూపాయలకు బదులు వంద రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని 60 సంవత్సరాల కిందట భూమి అమ్మకం చేసిన, ఆన్లైన్ నందు పేరు లేకపోయినా, సదరు అర్జీ దారుతో ఓ రెవెన్యూ అధికారి సాయంతో సర్వే కి మీసేవ నందు ఎలాంటి అర్హతలు ఆధారాలు లేకున్నానే చలాన కట్టించాడు.ఇక సర్వే కు, పాసుపుస్తకాల కు సంబంధించి ఎంత పడితే అంత ముక్కు పిండి వసూలు చేస్తున్నాడని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.వచ్చిన అర్జీల పై అధికారులు ఆలస్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు.

**- అర్జీదారులకు అన్నదానం చేసిన మాత**

ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులకు మాత ఉత్పత్తుల అధినేత పసుపుల శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సునీత, తాసిల్దార్ పుణ్యవతి, ఎంపీడీవో సాల్మన్ రాజ్, ఇతర శాఖల మండల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అర్జీ దారులను సిఐ కరుణాకర్ దగ్గరుండి సిబ్బందితో పర్యవేక్షణ నిర్వహించారు.





# కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో ప్రగతి వెలుగులు

**-కోదండరాముని గుడి ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**





**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని చౌడంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండరాముని ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి సోమవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి హాజరయ్యారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లి రఘునాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 మాసాలలోనే సంక్షేమం ,అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాల్లో ప్రగతి వెలుగులు వచ్చాయిని గుర్తు చేశారు. చౌడంపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామానికి విచ్చేసి నూతనంగా నిర్మించిన ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో సీతా రామలక్ష్మణులు, ఆంజనేయ స్వామి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు మండల కన్వీనర్ జయచంద్ర, టీడీపీ నాయకులు రాజారెడ్డి, శివారెడ్డి ,కృష్ణమూర్తి ,సోమశేఖర్ ,హనుమంతు రెడ్డి , తిప్పన్న , బోరు రమణ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో

**లేపాక్షి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ దుర్గా పాపనాసేశ్వర వీరభద్ర స్వామి దేవాలయంను సోమవారం ఉమ్మడి అనంతపురం జిల్లా, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బయ్య సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయం యొక్క విశిష్టతను గురించి పురావస్తు శాఖ గైడ్ల ద్వారా తెలుసుకొని



ముగ్ధులయ్యారు.ఈ కార్యక్రమంలో వారి వెంట లేపాక్షి మండల అభివృద్ధి అధికారి నరసింహమూర్తి, లేపాక్షి పంచాయతీ కార్యదర్శి రమేష్, జయచంద్ర నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో ప్రజా పరిష్కార వేదిక

**- పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ..**

**మడకశిర మేజర్ న్యూస్:** మడకశిర పట్టణంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం రోజు నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ప్రజా పరిష్కార వేదికకు విచ్చేసిన ప్రజలు




తమ తమ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్వీకరించి వాటిని పరిశీలించి ఆయా సమస్యలకు సంబంధించిన అధికారులతో చర్చించి వెంటనే ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతోపాటు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 5482 మందికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**అగలి మేజర్ న్యూస్:** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలోని ఒకటి నుంచి 19 ఏళ్ల లోపు అగలి మండల వ్యాప్తంగా ఉన్న 5864 మంది పిల్లలకు గాను సోమవారం 5482 మంది పిల్లలకు 94 శాతం మందికి ఆల్బెండజోల్ మాత్రలు మింగించినట్లు డాక్టర్ శివానంద, పిహెచ్ఎన్ లక్ష్మీదేవిలు తెలిపారు. పాఠశాలకు వివిధ కారణాలతో గైరు హాజరైన విద్యార్థులకు మిగిలిన వారికి ఈనెల 17వ తేదీ సోమవారం ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు డాక్టర్ శివానంద,పి హెచ్ ఎన్ లక్ష్మీదేవిలు తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శివానంద తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివానంద పి హెచ్ ఎన్ లక్ష్మీదేవి ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు ఎం.ఎల్.హెచ్.పిలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుది రైతు రాజ్యం : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**- రైతు వ్యవసాయానికి 9 గంటలు నాణ్యమైన విద్యుత్ - 40 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు రైతులకు పంపిణీ**

**కొత్త చెరువు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ది రైతు రాజ్యమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు కొత్తచెరువు మండల కేంద్రంలో రైతులకు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ కార్యక్రమం తో పాటు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈరోజు 40 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను రైతులకు అందించామని గొప్పగా చెప్పుకొనే విధంగా ఇది మంచి ప్రభుత్వం అని చెప్పుకోవడానికి ఇదే నిదర్శనం అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప ఆలోచన అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు ముఖపట్నం పుట్టపర్తి రూరల్ మండలాలకు సుమారు 40 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మంజూరయ్యాయని వీటి విలువ సుమారు 1. 72 కోట్లు ఉన్నారు. ఈ ఖర్చును ప్రభుత్వమే భరించి



రైతుల నుంచి సర్వీస్ కు రూ. 10,600 లు మాత్రమే వసూలు చేస్తోందని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యుత్ ఏ ఈ కార్యాలయం 23 లక్షలతో భవనాన్ని నిర్మించామని అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని తెలిపారు. వైసిపి పాలనలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క రైతుకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఈ శివరాముడు, ఏఈ లు వెంకటేష్ నాయక్, చంద్ర నాయక్, శ్రీనివాసులు ,టీడీపీ మండల నాయకులు కన్వీనర్లు వలిపి



శ్రీనివాసులు, రామకృష్ణ మల్లిరెడ్డి, విజయ్ కుమార్ ,టీడీపీ సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ ,బంగారు కృష్ణమూర్తి, వల్లపు సోమశేఖర్ ,బైరాపురం సర్పంచ్ రవి, కేశాపురం లక్ష్మీనారాయణ రెడ్డి మరవ కుంటపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గ్రంథాలయ ఉద్యోగుల క్యాలండర్ ఆవిష్కరణ..**

కొత్త చెరువులో గ్రంథాలయ ఉద్యోగుల సంఘం 2025 క్యాలండర్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ఆవిష్కరించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116

# శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం

**- ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరగబోయే శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శివరాత్రి సందర్భంగా నిర్వహించబోయే బ్రహ్మోత్సవాల కరపత్రాలను తన నివాసంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన ఆలయాల పరిరక్షణలో పట్టణ ప్రజానికం ప్రత్యేక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. శివరాత్రి సందర్భంగా జరగబోయే బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. గతంలో జరిగిన కార్తీకమాస



పూజలు, చింతల వెంకటరమణ స్వామి ఆలయంలో జరిపిన వైకుంఠ ఏకాదశి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా పూర్తి చేయగలిగామని సంతోషించారు. అలాగే జరగబోయే శివరాత్రి బ్రహ్మోత్సవాల కు కూడా ప్రతి ఒక్కరి సహకారంతో విజయవంతం



చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పారిశ్రామికవేత్త సూర్యముని, చంద్రమోహన్ నాయుడు, బిజెపి రంగనాథ్, ఆలయ అర్చకులు శంకరయ్య స్వామి, గిరి స్వామి, రవి శర్మ, విజయ్ కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 57 పిటీషన్లు

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ) కార్యక్రమాన్ని స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు నిర్వహించారు. ప్రజల నుండీ అదనపు ఎస్పీ పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 57 పిటీషన్లు వచ్చాయి. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, కోర్టు మానిటరింగ్ సి.ఐ వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆగిన పనులపై దృష్టి పెట్టండి

**- నగర మేయర్ మహమ్మద్ వసీం**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో గత కొద్ది రోజుల నుంచి పూర్తిస్థాయిలో కమిషనర్లు లేకపోవడంతో పనులన్నీ ఆగిపోయాయని ఆ పనులను వెంటనే ప్రారంభించాలని మేయర్ వసీం కమీషనర్ కు సూచించారు. సోమవారం మేయర్ ఛాంబర్ లో కమిషనర్ బాలస్వామితో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలోని ప్రతి వీధిలోను కుక్కలతో ఇబ్బందిగా ఉందని వెంటనే కుక్కలకు ఆపరేషన్లు చేపట్టాలని సూచించారు. పారిశుధ్యము మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందన్నారు. వేసవి దగ్గర పడుతుండడంతో అందుకు సంబంధించినటువంటి చేపట్టిన ముందస్తు ప్రణాళికలతో ఇంజనీరింగ్ సిబ్బందిని సిద్ధం చేయాలని ఆదేశించారు. గత కౌన్సిల్ సమావేశంలో 30 ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకొని నగరంలో చెత్తను తరలించేందుకు ఆమోదించామని ఇప్పటిదాకా ట్రాక్టర్లు ఏర్పాటు చేయలేదన్నారు. 132 మంది అదనపు కార్మికులను ఎంపిక చేయాల్సి ఉండగా ఇప్పటిదాకా ఎంపిక చేయలేదని వెంటనే ఎంపిక చేసి పారిశుధ్య సమస్యను పరిష్కరించాలన్నారు. అనంతపురం నగరంలో చాలా పనులకు టెండర్లు పిలిచారని ఇప్పటిదాకా అవి ప్రారంభించలేదని వెంటనే పనులు ప్రారంభించి ప్రజలకు సమస్యలు తీర్చాలన్నారు. లైట్లు కొనుగోలు చేసిన ఇంకా చాలా ప్రాంతాల్లో లైట్లు ఏర్పాటు చేయలేదని లైట్లు ఏర్పాటు చేసి చీకట్లు తొలగించాలన్నారు. 2025 26 సంవత్సరానికి సం బంధించి పూర్తిస్థాయి బడ్జెట్ను అందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఆయా సెక్షన్ల అధికా రులు వెంటనే సిద్ధం చేయాలని అందుకు సంబంధించిన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

# నంగివాండ్లపల్లిలో డాక్టర్ భూమిక అంత్యక్రియలు




తలుపుల, మేజర్ న్యూస్: హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదంలో గాయపడి బ్రెయిన్ డెడ్ అయిన వైద్యురాలు భూమిక అయిదుగురి జీవితాల్లో వెలు నింపింది. సోమవారం మండలం నంగివాండ్లపల్లికి చెందిన నంగి భూమిక (24) అంత్య క్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఎమ్మెల్సీ టి.కల్పలతా రెడ్డి మేన కోడలు డాక్టర్ నంగి భూమిక. హైదరాబాద్ లోని కామినేని వైద్య కళాశాలలో వైద్యురాలు ఇటీవల ఓ ఫంక్షన్ కు వెళ్లి వస్తుండగా ఆమె ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. తీవ్రంగా గాయపడిన భూమిక ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆదివారం ఆమె బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు తెలిపారు. కల్పలతా రెడ్డి, ప్రతాప్ రెడ్డి సూచన మేరకు భూమిక తల్లిదండ్రులు లోహిత, నందకుమార్ రెడ్డి ఆమె అవయవాలను దానం చేయడానికి ముందు కొచ్చారు. కుమార్తె చనిపోయిన ఆమె అవయవాలు ఇతరులకు ఉపయోగపడాలన్న ఉద్దేశంతో గుండె,రెండు కళ్లు, కిడ్నీలు దానం చేస్తున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. భూమిక అంత్యక్రియలు స్వగ్రామంలో నిర్వహించగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని నివాళులర్పించారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రెస్ క్లబ్ ప్రారంభం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం నూత నంగా ప్రెస్ క్లబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్, ద్వారా వార్తలు ఒకే చోటికి చేరుతాయని, తద్వారా ఐక్యత ప్రశాంత వాతావరణం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు షాజహాన్ బాషా, గోపీనాథ్ రెడ్డి, లక్ష్మన్న, వసంతం భుజంగ రావు, రంగప్ప, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, ఆదిమూర్తి తో పాటు పాత్రికేయులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రాగణంలో ప్రత్యేక పూజలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో నిర్మితమవుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో సోమవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి శాస్త్రోత్తంగా స్వామి వారి గర్భగుడి పైన పాదా మరియు పద్మ బేస్మెంట్ రాళ్లు అమర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహనామస్మరణతో ప్రాంగణం మారం మ్రోగింది. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ వారు స్వామివారి ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## అనంతవాణి పక్ష పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ లోని జై యూనియన్ జిల్లా కార్యాలయం నందు, సోమవారం అనంత వాణి తెలుగు జాతీయ పక్షపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం అనంతవాణి ఇంచార్జ్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎం జె ఎఫ్ సత్యసాయి జిల్లా కన్వీనర్ నాగరాజు అదేవిధంగా తోటి పాత్రికేయులు చాంద్ బాషా, కళ్యాణ్, శివశంకర్, శంకర్, మాలిక్, రామస్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో మెడికల్ క్యాంప్



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆమిదాలగొంది గ్రామములో ఉన్న శ్రీ వేంకటేశ్వర వృద్ధాశ్రమం లో కర్నాటక రాష్ట్రం తుమకూరు పట్టణానికి చెందిన శ్రీదేవి ఆసుపత్రి వైద్యులు డా. శేఖర్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం లో సోమవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆశ్రమము లోని వృద్దులకు బీపీ, షుగర్ లను ఆయన తనిఖీ చేసి,,అనంతరం ఉచితంగా వృద్దులకు మందులు ఇచ్చారని ఆశ్రమ అధ్యక్షుడు తిమ్మా రెడ్డి తెలిపారు,మానవసేవ తో వృద్దులకు చేసిన సేవకు శ్రీదేవి ఆసుపత్రి సిబ్బంది కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డా. శేఖర్, ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు తిమ్మారెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, వృద్దులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నులిపురుగుల నివారణ దినోత్సవం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం లో సోమవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్ మక్బూల్ హుస్సేన్ చేతులు మీదుగా 19 సంవత్సరాల లోపు వయసు ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి ఓబులేసు పి శివప్రసాద్ మ్యాథమెటిక్స్ లెక్చరర్ డాక్టర్ కే శ్రీనివాసులు తెలుగు లెక్చరర్ డాక్టర్. వి రాజ మహమ్మద్ చరిత్ర అధ్యాపకులు దస్తగిరి ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు ఆశా వర్కర్ మాధవి లత విద్యార్థులు పాల్గొన్నారు. .

## నులిపురుగుల నివారణపై అవగాహన

కదిరి టౌన్, మేజర్ న్యూస్:మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ళ ఉన్న 1,2,3,4,5 అంగన్వాడి సెంటర్లు కలిపి సోమవారం సిడిపిఓ రాధిక, డాక్టర్ ఉషారాణి లు నులిపురుగుల నివారణ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరిలో నులిపురుగులు ఉంటాయని, వాటి నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మనిషి శారీరక దృఢంగా ఎదుగుదల ఉంటుందని వివరించారు. అందుకోసం ప్రతి ఒక్కరు గోళ్లను పెరగకుండా కట్ చేసుకోవాలని, చేతులు శుభ్రపరచు కోవాలని, శుభ్రమైన నీటిని తాగాలి, కూరగాయలు, పండ్లు నీటిలో శుభ్రపరచు కున్న తర్వాతే తినాలని, ఇంటి పరిసరాలను శుభ్రపరచు కోవాలని, బయట తిరిగే సమయంలో చెప్పు లు, షూ తప్పక ధరించాలని తెలియ జేశారు.



అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈనెల 19 లోపు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ మమత, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల కోసం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన



కదిరి, మేజర్ న్యూస్: కదిరి పట్టణంలోని పాత, కొత్త అమీన్ నగర్లలో అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేయాలని కాలనీవాసులు సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. మహిళలు అర్జీలతో అమీన్ నగర్ నుండి ఇందిరా గాంధీ సర్కిల్ , కోర్టు రోడ్డు మీదుగా తహసిల్దార్ కార్యాలయానికి ర్యాలీతో చేరుకొని పెద్ద ఎత్తున నినాదాలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం పేదలతో వ్యక్తిగత అర్జీలను సేకరించి డిప్యూటీ తహసిల్దార్ ఈశ్వర్ ప్రసాద్ కి అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి బత్తల సాంబశివ మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో గత పది రోజుల నుండి పాత ,కొత్త అమీన్ నగర్ లలో ఇంటింటికి తిరిగి ఇల్లలేని నిరుపేదలను గుర్తించడం జరిగింది. ఇప్పటికే స్థానిక సచివాలయంలో ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసామని సచివాలయాల అధికారుల ఆదేశాల మేరకు తమరికి కూడా సమర్పిస్తున్నామని చెప్పారు. పెరిగిన ధరలు కుటుంబ పోషణ పిల్లల చదువులు ఒకవైపు భారమవుతున్నాయని మరోవైపు చేయడానికి పని లేక వలసలు పోయే దుస్థితి ఉందని తెలిపారు. వీటికి తోడు వేలాది రూపాయల ఇంటి బాడుగ తో అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ వివక్షతో పేదలు సొంతింటి కలకు దూరమవుతున్నారు డిప్యూటీ తాసిల్దారు కి చెప్పారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మీద పేదలు సొంత ఇంటి కల నెరవేరుతుందని గంపెడాశతో పేదలు ఉన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పేదలకు సొంత ఇల్లు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పట్టణాల్లో పేదలకు రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని ఉత్తర్వులు ఉన్నాయని పేదలు ఇచ్చిన వ్యక్తిగత అర్జీని పరిశీలించి 15 రోజులలోపు అర్హులను గుర్తించి పేదలకు అనువైన స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ లో కూడా పేదలతో వ్యక్తిగత అర్జీలు ఇప్పిస్తామని తెలియ జేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో కెవిపిఎస్ సంఘం జిల్లా నాయకులు నారాయణ, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు లక్ష్మీనరసమ్మ, సుగుణ రబియా ,గాయిత్రి, సాదియ, అంజినమ్మ, మాధవి, రమణమ్మ, పాల్గొన్నారు.

# రాజగోపాల్‌కు కన్నీటి వీడ్కోలు

### – భారీగా తరలి వచ్చిన ప్రజానీకం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : తీవ్ర అనారోగ్యంతో మృతి చెందిన ధర్మవరం నియోజకవర్గం సామాజికవేత్త గడ్డం రాజగోపాల్ అంతిమ సంస్కారాలు సోమవారం ముదిగుబ్బ మండలం లోని మద్దన్నగారిపల్లి లో నిర్వహించారు. వివిధ రాజకీయ పక్షాల నాయకులు, అభిమానులు కార్య కర్తలు భారీగా తరలి వచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. దశాబ్దాలుగా నియోజకవర్గ వ్యాప్తంగా గల అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజి న్నకంగా సేవలందిస్తూ నిరుపేదలకు, నిరుపేద విద్యార్థులకు, విద్యాభివృద్ధికి, దేవాలయాల జీర్ణోద్ధరణ, నూతన దేవాలయాల నిర్మాణానికి భారీ విరాళా లు అందజేశారు. ప్రతి ఏటా హెూలీ పండగ సందర్భంగా చుట్టుపక్కల గల గిరిజన తండా వాసులకు పెద్ద ఎత్తున పొట్టేళ్లు, బహుమతులు అందజేశారు, సామాన్య రైతు కుటుంబంలో జన్మించి సమాజంలో ఉన్నత స్థాయికి చేరిన బడుగు బలహీన వర్గాలు, సామాన్య ప్రజానీకానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ జననేతగా గుర్తింపు పొందారు, దశాబ్దాలుగా నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడిన రాజగోపాల్ గత శాసనసభ ఎన్నికల సమయంలో బిజెపి సభ్యత్వం స్వీకరించారు. గత కొద్ది నెలలుగా క్యాన్సర్ భారీన పడి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. రాజగోపాల్ అంతిమ సంస్కారాన్ని ఆయన స్వగ్రామంలో నిర్వహిం చగా వివిధ పార్టీలకు చెందిన నాయకులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండావాసులు ఆయన సాయం పొందిన వారు భారీగా తరలివచ్చి తమ తమకు అందించిన సాయం గురించి ఒకరినొకరు గుర్తు చేసుకున్నారు.

# మూర్ఛలపై అపోహలు వద్దు

# అంతర్జాతీయ ఎపిలెప్సీ దినోత్సవం

**డా. తిరుపతి కేదార్, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, కిమ్స్ సవీర, అనంతపురం**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం ఫిబ్రవరి రెండవ సోమవారం ప్రపంచ ఎపిలెప్సీ దినోత్సవంగా (International Epilepsy Day) నిర్వహిస్తారు. ఈ రోజును ప్రపంచ వ్యాప్తంగా ఎపిలెప్సీ గురించిన అవగాహన పెంచేందుకు, ఎపిలెప్సీ బాధితులకు మద్దతునివ్వడానికి, అలాగే దీని చికిత్స, వ్యాప్తి, ఆరోగ్య పరిరక్షణ గురించి సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు పాటించబడుతుంది. ఎపిలెప్సీ అంటే ఏమిటి?ఎపిలెప్సీ అనేది మెదడు సంబంధిత వ్యాధి, ఇది ఆవిర్భావమైన చెమటలు (seizures) లేదా తాత్కాలికంగా అవగాహన కోల్పోవడం వంటి లక్షణాలతో ప్రదర్శితమవుతుంది. మెదడులోని నాడీ కణాల అసాధారణ మౌలిక నిర్మాణం, లేదా విద్యుత్ సంకేతాల అసమతుల్యత కారణంగా ఇది ఏర్పడుతుంది. ఎపిలెప్సీకి కారణాలు ఏమిటి? ఎపిలెప్సీ ఉన్నవారు ఎదుర్కొనే సమస్యలు, సామాజిక అవగాహన లేకపోవడం, ఉపాధి, విద్యా అవకాశాల్లో అడ్డంకులు, ఖరీదైన మందులు, అందుబాటులో లేని చికిత్స, మానసిక ఒత్తిడి, డిప్రెషన్, భయం, ఎపిలెప్సీ ఉన్నవారికి మద్దతుగా, సరైన వైద్యం, మెడిసిన్ ఉపయోగించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం, ఫిట్స్ వచ్చినప్పుడు భయపడకుండా సహాయపడటం, అవగాహన పెంచి మానసిక మద్దతు అందించడం, ఈ ప్రపంచ ఎపిలెప్సీ దినోత్సవం మనం ఏం చేయగలం , పిలెప్సీ బాధితుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి, ప్రజల్లో ఎపిలెప్సీ గురించిన అపోహలను తొలగించాలి. ఎపిలెప్సీ మందుల ఖర్చు తగ్గించేందుకు ప్రభుత్వ సహాయాన్ని కోరాలి. ఎపిలెప్సీ ఉన్నవారిని భయపడకుండా సురక్షితమైన జీవితం గడిపేలా ప్రోత్సహించాలి. ఎపిలెప్సీ ఉన్న ప్రతి ఒక్కరూ గౌరవప్రదమైన, ఆరోగ్యకరమైన, హాయిగా జీవించాలి. వారికి మద్దతుగా ఉండటం మన బాధ్యత!

## 12న మినీ అంగన్వాడి కార్యకర్త హెల్పర్‌కి ఇంటర్వ్యూలు

కదిరి, మేజర్ న్యూస్: కదిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఖాళీగా ఉన్న మినీ అంగన్వాడి, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈనెల 12వ తేదీన కదిరి ఆర్డీవో కార్యాల యంలో ఇంట ర్వ్యూలు నిర్వహించ నున్నట్లు కదిరి సిడిపిఓ రాధిక తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ఆయా గ్రామాల పరిధిలోని మహిళా అభ్యర్థులు ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూ లకు హాజరుకావాలని సూచించారు. ఆపై అర్హులైన వారిని నియమించడం జరుగుతుందని వివరించారు.

## తాడిపత్రి రూరల్ పోలీసుల ముమ్మర తనిఖీలు



తాడిపత్రి మేయర్ న్యూస్: తాడిపత్రి రూరల్ పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి వేళల్లో రూరల్ సిఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి పట్టణ పరిధిలోని ఏటీఎం సెంటర్లు ను పరిశీలించారు. అలాగే అనుమానిత వ్యక్తులను, ఆటో డ్రైవర్లను క్షుణ్ణంగా క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు.

### రూరల్ పరిధిలోని వాహనాలు తనిఖీ

రూరల్ పరిధిలోని చల్ల వారి పల్లి వద్ద రూరల్ సి శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సోమవారం వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులు ప్రమాదాల గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. అలాగే ఈ ముఖ్యంగా ప్రయాణ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని తెలిపారు. వాహనాలకు సరైన పత్రాలు వాహనంతో పాటు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

## పట్టాదారు పాస్ పుస్తకానికి ఐడి నమోదు చేసుకోవాలి : ఏవో

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పట్టాదారు పాసు పుస్తకం కలిగిన ప్రతి రైతు ఒక కొత్త ఐడి నెంబర్ ను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శశికళ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాసుపుస్తకానికి ఐడి నెంబర్ ఉంటేనే పంట నమోదు, పిఎం కిసాన్, ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ పనిముట్లు,రాయితీ విత్తనం లబ్ది.., ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో పంట ఉత్పత్తుల అమ్మకాలు.. వంటి తదితర పనులకి తప్పనిసరి నమోదు చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేసిందన్నారు.ప్రతి ఒక్కరికి ఆధార్ నెంబర్ ఏ విధంగా ఉన్నదో.. ఆ విధంగా సాగు భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడెంటిఫికేషన్ నెంబర్ కలిగి ఉండాలన్నారు. రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డు కి అనుసంధానం అయినా మొబైల్ ఫోన్ నెంబర్ తో రైతు సేవ కేంద్రాలలో ఉన్న వ్యవసాయ సిబ్బంది ని కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.

## డిగ్రీ విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ స్మిత అధ్యక్షతన రహదారి భద్రతపై విద్యార్థులకు ఆర్ టివో శ్రీనివాసులు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి సూచనలు పాటిం చడం ముఖ్యమన్నారు. నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. అలాగే హెల్మెట్ వినియోగం సీటు బెల్టు వాడకం పై అవగాహన కల్పించారు. ఎంవిఐ వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు వాహనాలపై అవగాహన లేకుండా ప్రయాణిస్తున్నారని తద్వారా అనుకోని సంఘటనలు, ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వాహనంపై వెళ్లే సమయంలో కుటుంబ సభ్యులు గుర్తించుకొని వాహనాన్ని పరిమితి వేగంతో నడపాలని సూచించారు. కార్యక్రమంలో పి పి టి లు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఏ ఎం వి ఐ రాజేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ యాసీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సమస్యలపై మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపల్ పరిధిలోని 36, 37 వార్డులలో రోడ్లు కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రోడ్లు కాలువలు వేయించాలని వార్డు ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి. రమేష్ కుమార్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను త్వరితగతిన 36, 37వ వార్డులలో రోడ్లు కాలువలు వేయడానికి అంచనాలు తయారు చేసి త్వరగా పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్:గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యంగా తీసుకుందని ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని



బ్రాహ్మణపల్లి, వెంకటం పల్లి గ్రామాలలో నిర్వహించిన గ్రామసభల్లో అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. గ్రామసభల్లో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో నిర్వీరమైన గ్రామ అభివృద్ధిని నేడు సాధించడానికి కూటమి ప్రభుత్వం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా బలమైన సంకల్పం తీసుకుందన్నారు. అనంతరం గ్రామాలలో నెలకుంటున్న సమస్యలను ఎమ్మెల్యే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలు, గ్రామ అభివృద్ధి రెండు దృష్టిలో ఉంచుకొని అధికారులు అలసత్వం వహించకుండా వెనువెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలారి మణిరవికి ఎమ్మెల్యే దగ్గుపాటి సత్కారం

### - అనంతపురంకు చెందిన మణిరవికి ఈ పదవి రావడం సంతోషంగా ఉంది

### - వాల్మీకి బోయల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మణి రవి వాల్మీకిని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘనంగా సత్కరించారు. రాష్ట్ర పదవి వచ్చిన అనంతరం అనంతపురం వచ్చిన సందర్భంగా ఆయనకు అర్బన్ టిడిపి కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. టిడిపి బోయ విభాగం నాయకులతోపాటు ఇతర సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మణి రవికి పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటికి మణి రవి కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం జిల్లా వాసికి ఈ పదవి రావడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో బోయ సామాజిక వర్గం ఎక్కువగా ఉందని వారి తరపున బలమైన వాయిస్ వినిపించడంలో మణి రవి ముందుంటారని అన్నారు. ఈ పదవికి వన్నె తెచ్చే విధంగా రవి



ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వాల్మీకి బోయల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందనని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# పేదల ఇళ్ల కోసం మూడు సెంట్లు స్థలం ఇవ్వాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పేదలందరికీ మూడు సెంట్లు చొప్పున ఇళ్ల సలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున డిమాండ్ చేశారు. రాప్తాడు నియోజకవర్గ కార్యవర్గ సమావేశం సోమవారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో నియోజకవర్గ సహాయ కార్యదర్శి శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి .మల్లికార్జున హాజరై మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయా ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగం కానీ ప్రాంతాలలో కేటాయించడం జరిగిందన్నారు చాలా మంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపు లేదని ప్రభుత్వం ఇచ్చిన ఒక సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని , ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పిన ప్పటికీ ఖాతారు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లిందని కాకి లెక్కలతో 32 లక్షల మందికి పట్టాలు ఇచ్చినప్పటికీ పేదల స్థలాలు పట్ల సుమకుత చూప లేదన్నారు. ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సాయం రూ. 1,80,000 మాత్రమే ప్రకటించారని ఈ ఆర్థిక సాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేని స్థితిలో పేదలు కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదని వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టాలు నిరుపయోగంగా మారాయని, ప్రస్తుత ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు గ్రామాల్లో మూడు



సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. పేదలకు వాటి అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డులు పెన్షన్లు అర్హులైన చాలామంది ఉన్నారు వాళ్ళని పరిశీలించి ,వెంటనే పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ , సిపిఐ రూరల్ మండల కార్యదర్శి రమేష్, ఆత్మకూరు మండల కార్యదర్శి రామకృష్ణ ,మండల సహాయ కార్యదర్శి నరేష్ ఆత్మకూరు మండల సహాయ కార్యదర్శి శివ , ఏఐవైఎఫ్ రాప్తాడు నియోజకవర్గం ధనుంజయ, ఎస్ఎఫ్ఐ డబ్ల్యు నియోజకవర్గ కార్యదర్శి శారద నియోజకవర్గ కార్యవర్గ నాయకుల దుర్గాప్రసాద్, అజయ్ ,కుళ్లాయప్ప ,రాజు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సర్టిఫికెట్ల పంపిణీ

### - డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్య



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద సోమవారం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ తరగతులను 8 రోజులు పాటు సంకల్ప్ ప్రోగ్రాం లో భాగంగా నిర్వహించామని డి ఆర్ డి ఏ పిడి నరసయ్య తెలిపారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిక్షణలో తరగతులలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారవడానికి కావలసినటువంటి మెలకువలు, వ్యాపార నిర్వహణ అదేవిధంగా శక్తి సామర్థ్యాలు, మహిళలు వ్యాపారంలో రాణించటానికి కావలసినటువంటి వివిధ రకాల అనుమతులు వంటి అంశాల గురించి ఆయన తెలిపారు. ముఖ్యంగా ఈ ఎనిమిది రోజ మార్కెట్లో డిమాండ్ ఉన్నటువంటి వ్యాపార అవకాశాల గురించి అలాగే ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ, మార్కెట్ మెలకువలు, నిర్వహణ శక్తి సామర్థ్యం , ఖాతా పుస్తకాలు నిర్వహణ, వ్యాపారంలో పాటించవలసినటువంటి నియమ నిబంధనలు వంటి అంశాలను, అదేవిధంగా ఉత్పత్తి సామర్థ్యము, సేల్స్ మార్కెటింగ్ పై పూర్తి సమాచారాన్ని ఆయన తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పిడి నరసయ్య సర్టిఫికెట్ లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరి కృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, గణేష్ –స్కిల్ హబ్ కోఆర్డినేటర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌కు గాయాలు

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగరంలోని గుత్తి రోడ్డు లో ఉన్న కేటీఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ఆటోను జెసిబి వాహనం ఢీకొన్న సంఘటనలో ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ సుబ్బయ్య తీవ్ర గాయాలవ్వడంతో అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. జెసిబి వాహనం వేగంగా వచ్చి ఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆటో పూర్తిగా నుజ్జునుజుగా మారింది. గాయపడిన అతనికి మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి... సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ

**గుత్తి, మేజర్ న్యూస్ :** అర్హత కల్గిన పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కొరుతూ సిపిఐ డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ అద్యుక్షులు రాజు ఆధ్వర్యంలో సోమవారం సిపిఐ పార్టీ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఒకసెంటు వద్దు రెండు సెంట్లు ముద్దు అని భారీగా ర్యాలీ నిర్వహించిన ర్యాలీకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి డి జగదీశ్ పాల్గొన్నారు. అనంతరం మునిసిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్ మాట్లాడుతూ అర్హులైన పేదలకి పట్టణంలో రెండు సెంట్లు స్థలం కేటాయించాలని పేర్కొన్నారు. పేదలు అందజేసిన అర్జీలకు వారం లోగా విచారణ జరిపి వారికి ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేయాలన్నారు. లేని పక్షంలో మిగులు భూములు ఎక్కడైతే ఉన్నాయో వాటిని అక్రమించేకి మేము వేనుకాడమని హెచ్చరించారు. అంతేకాకుండా హౌసింగ్ స్కీమ్ లో ఉన్న లోపాలను సరిచేసి అర్హులైన



పేదలకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ జబ్బర్ మీయాకు అర్జీలను అందజేసి సమస్యలు పరిష్కారించాలని కోరారు. కమీషనర్ సంబందిత సచివాలయం పంపి విచారణ చేసి అర్హులైన వారికి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రమేష్, గుత్తి మండల కార్యదర్శి రాందాస్, గుంతకల్లు పట్టణ కార్యదర్శి గోపినాద్‌తో రైతు సంఘం నాయకులు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికంగా వసూలు చేస్తున్న స్కానింగ్ సెంటర్ పై చర్యలు తీసుకోండి

### హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ బి తిరుమలరెడ్డి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** నిబంధనలకు విరుద్ధంగా ధరల పట్టిక కంటే ఎక్కువగా వసూలు చేస్తున్న సాయి మిత్ర సిటీ స్కాన్ డయాగ్నస్టిక్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ బి తిరుమలరెడ్డి కోరారు. గుంతకల్ పట్టణంలోనే తహసీల్దారు కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ రమాదేవి కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణానికి చెందిన రంగారెడ్డి అనే వ్యక్తి వాళ్ళ నాన్న కు ఆరోగ్యం బాగా లేకపోవడంతో డాక్టర్ మహేష్ దగ్గరికి వైద్యం కోసం తీసుకెళ్లినట్లు తెలిపారు. సదరు వైద్యుడు సిటీ స్కాన్ చేయించుకొని రావాలని గుంతకల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి సాయి మిత్ర స్కానింగ్ సెంటర్ కు పంపించాడు. అక్కడ పనిచేసే వ్యక్తులు స్కానింగ్ కు



రూ.3500లు అవుతుందని చెప్పడంతో ధరల పట్టికలో కేవలం 3 వేల రూపాయలు మాత్రమే ఉందని మీరు ఎందుకు అధికంగా వసూలు చేస్తారని బాధిత వ్యక్తి ప్రశ్నించినట్లు చెప్పారు. దాంతో అక్కడ సిబ్బంది మేము చెప్పిన అమౌంట్ ఇవ్వాలంటూ లేకపోతే మీకు ఇష్టం వచ్చిన చోట చెప్పుకోండి అంటూ దురుసుగా ప్రవర్తించినట్లు పేర్కొన్నారు. కావున నిబంధనలకు విరుద్ధంగా అధికంగా వసూలు చేయడమే కాకుండా స్కానింగ్ కోసం వెళ్ళిన వ్యక్తులపై దురుసుగా ప్రవర్తించడం ఎంత వరకు న్యాయమని ఇలాంటి స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటివి మునుముందు పునరావృతం కాకుండా చూడాలని తహశీల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో బాధితుడు రంగారెడ్డి పాల్గొన్నారు.

## పాల నాణ్యతను పరీక్షించండి.. బిజెపి అధ్యక్షుడు గాజుల శ్రీనాథ్



**రామగిరి మేజర్ న్యూస్ :** రాప్తాడు బిజెపి కన్వీనర్ చైతన్య కిషోర్ ఆదేశాల మేరకు రామగిరి మండలంలోని పాల సేకరణ కేంద్రాలతో పాటు వివిధ కంపెనీల ద్వారా సరఫరా అవుతున్న పాల ప్యాకేజీలను వాటి నాణ్యతను పరీక్షించాలని రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు గాజుల శ్రీనాథ్ సోమవారం మండల తహసిల్దార్ కు అర్జీని ఇవ్వడం జరిగింది. దానికి తహసిల్దార్ సానుకూలంగా స్పందిస్తూ వారు అడిగిన సంబంధిత శాఖకు అర్జీలు పంపి పాల నాణ్యత పరీక్షలు చేయించి వాటి ఫలితాలను మీడియా ముందు పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మోర్చ్ కార్యదర్శి సభ్యులు కోడి రామమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీ శివయ్య, కిసాన్ మార్చ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, భాగ్యమ్మ, లక్ష్మీ దేవమ్మ, అశోక్ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ వాలంటీర్ గా నమోదు చేసుకోండి ప్రజలను రక్షించండి

### - సీఐ సాయి ప్రసాద్ -సర్ సివి రామన్ కళాశాలలో సైబర్ నేరగాళ్ల పై అవగాహన కార్యక్రమం



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుండి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని తాడిపత్రి టౌన్ సిఐ సాయి ప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని అనంతపురం రోడ్డులో ఉన్న సర్ సి వి రామన్ జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు డిజిటల్ అరెస్ట్, ఫేక్ లోన్ యాప్స్, యాప్ ఫైన్ లింక్స్, షేర్ మార్కెట్ మోసాలు, కొరియర్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా వచ్చే వీడియో కాల్స్, ఆర్థిక నేరాలు మొదలగు వాటి పై సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం సోమవారం నిర్వహించారు. అలాగే ప్రజలను సైబర్ నేరగాళ్ల నుండి కాపాడేందుకు సైబర్ వాలంటీర్ గా రిజిస్టర్ ఏ విధంగా చేసుకోవాలి అనే అంశాన్ని ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు మోసపోకుండా రక్షించడానికి విద్యార్థులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్ సివి రామన్ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండైజోల్ మాత్రల పంపిణీ చేసిన సర్పంచ్ సాకే రామాంజనేయులు



**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండలం దుర్గం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాలలో నులిపురుగుల నివారణకు ఆల్బెండైజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు సిద్ధరాచర్ల సర్పంచ్ సాకే రామాంజనేయులు తెలియజేశారు. పిల్లలకు ఆల్బెండైజోల్ మాత్రల పంపిణీ చేశామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ నులి పురుగుల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం 1-19 సంవత్సరాలోపు వారికి ఆల్బెండజోల్ మాత్రలు అందజేయనున్నట్లు తెలిపారు. నులి పురుగులు అనేవి పేగుల్లోని పోషకాలతో అభివృద్ధి చెందే పరాన్నజీవులు,వీటితో అస్కారియాసిస్ అనే వ్యాధి వస్తుందని చిన్నారుల్లో కడుపు నొప్పి, రక్తహీనత, పోషకాహార లోపం, విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు వస్తాయని తెలియ జేశారు. కలుషితమైన ఆహారం వల్ల నులి పురుగులు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించి శుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ యం నాగార్జున రెడ్డి,ఉపాధ్యాయులు అమృతాంజలి, అంగన్వాడీ టీచర్ బాలమ్మ, పెద్దక్క, ఆశా కార్యకర్త వీరనారాయణమ్మ పాల్గొన్నారు.

## ఎస్ఐ నాగేష్‌ను గజమాలతో సన్మానించిన జనసేన తోట ఓబులేసు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట ఓబులేష్ ఇంటలిజెన్స్ ఎస్సైగా పదోన్నతి పొందిన నాగేష్ ని గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతపురం నగరంలోని చెరువు కట్టపైన వున్న సాయిబాబా ఆలయం వద్ద జనసేన పార్టీ నాయకులు తోట ఓబులేష్, మద్దిలేటి రెడ్డి గజమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కాపు బలిజ కులస్తులు,పాతూరు ఆర్య,వైశ్యుల ఆధ్వర్యంలో ఫ్లవర్ బొకేలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేయాలి - సిపిఐ గౌస్ పీర్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ప్రభుత్వమే ఇంటి పట్టా అందించి ఇల్లు కట్టించి ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి గౌస్ పీర్ అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గౌస్ పీర్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వం నుండి ఇంటి స్థలం ఇవ్వాలని రాష్ట్ర పార్టీ సిపిఐ పిలుపు మేరకు కనేకల్లులో సిపిఐ నాయకులు ప్రతి ప్రతి ఇంటింటికి వెళ్లి స్థలం లేని వాళ్ళని గుర్తించి వారి ద్వారా దరఖాస్తులు తీసుకొని స్థలం లేని పేద ప్రజలను వెంటపెట్టుకొని కనేకల్ మండలం తహసిల్దార్ పని కుమార్ కి సిపిఐ ఆధ్వర్యంలో అర్జీలను అందించారు. గతంలో ఇచ్చిన కాలనీల్లో కూడా మౌలిక వసతులు లేకపోవడం వలన చాలామంది నిర్మాణాలు చేపట్ట లేకపోయారు అన్నారు. ప్రతి నిరుపేదకు కనీసం ఉండడానికి ఇల్లు తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట కల్పించడం ప్రభుత్వ విధి అన్నారు. ఇచ్చిన అర్జీలను వేగవంతంగా పరిశీలన చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి ఇంటి పట్టాలు ఇస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్, కనేకల్ మండల సహాయ కార్యదర్శిలు 1 ముళ్ళ శర్మాస్ వలి, 2 ఎస్ బషీర్ అహ్మద్, కనేకల్ పట్టణ ఇన్చార్జ్ జిఎం భాష, కనేకల్ పట్టణ సహాయ కార్యదర్శి హనుమేష్, టైలర్ ఇషాక్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళ మండల సహాయ కార్యదర్శి ఎం శర్మాస్ బి, మండల అధ్యక్షురాలు పి హసీనా, మహిళా కార్యకర్తలు, సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో నులి పురుగుల నివారణకు... ఏడాదికి రెండుసార్లు ఆల్బెండజోల్ మాత్రలు

### వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బడి పిల్లల్లో నులిపురుగుల ద్వారా సంక్రమించే రక్తహీనత, శారీరక, మానసిక ఎదుగుదల అధిగమించడానికి ఏడాదికి రెండుసార్లు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకుందని వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తట్రకల్ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో డాక్టర్ సర్దార్ వలి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి ధనలక్ష్మి హాజరయ్యారు. ఇందులో భాగంగా ఏడాది నుంచి 19వయసులోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. వైద్యాధికారి మాట్లాడుతూ నులి పురుగుల మూలంగా పిల్లలు అనేక రుగ్మతల బారిన పడి, వీటి వల్ల వారిలో శారీరక, మానసిక ఎదుగుదల క్షీణిస్తుందని తెలిపారు. నులి పురుగుల ద్వారా సంక్రమించే రక్తహీనత నిర్మూలనకు ఏడాదికి రెండుసార్లు ఆల్బెండు జోన్ మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు. బడి పిల్లలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. మల మూత్ర విసర్జన తరువాత చేతులు సబ్బుతో శుభ్రంగా కనుక్కోవాలని సూచించారు. బహిరంగ మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలని చెప్పారు. వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 31 ప్రభుత్వ పాఠశాలలు, 07 ప్రైవేట్ పాఠశాలలు, 47అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మొత్తం 8450మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు సుశీలమ్మ, నాగ శంకర్, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పి, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణ వ్యాప్తంగా బడి పిల్లలకు
# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో, అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నులిపురుగుల ద్వారా సంక్రమించే శారీరక రుగ్మత, రక్తహీనత నిర్మూలనకు ఏడాదికి రెండు సార్లు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నట్లు ఎమ్ఎల్హెచ్పి శమంతకమణి తెలిపారు. సోమవారం పట్టణంలోని సచివాలయం2లో జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహించారు. సచివాలయం పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లోని 1 నుంచి 19 వయసులోపు పిల్లల చేత ఎంఎల్హెచ్పి శమంతకమణి ఆల్బెండజోల్ మాత్ర లు మింగించారు. సచివాలయం పరిధిలో అన్ని అంగన్వాడీలు, పాఠశాలల్లోని 946మంది విద్యార్థులకు గాను 835 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా శమంతకమణి మాట్లాడుతూ పిల్లలు పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు భారతి, సువర్ణ, పార్వతి, త్రివేణి, అంగన్వాడీ కార్యకర్త ధనలక్ష్మి, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి పంచాయతీలోని అమరలింగేశ్వర స్వామి, అక్కమ్మ దేవాలయాల వద్ద హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆ పంచాయతీకి చెందిన యువకుడు మంజు జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ డిపిఓ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

## నేడు విద్యుత్ సరఫరా వేళలో మార్పులు

**లేపాక్షి, మేజర్ న్యూస్:** మండలంలోని పులిమితి, సడ్లపల్లి, బసనపల్లి గ్రామాల వ్యవసాయ రైతుల బోరు బావులకు సరఫరా అయ్యే విద్యుత్తులో నేడు మార్పులు చేసినట్లు విద్యుత్ శాఖ అధి కారులు తెలిపారు. నేటి ఉదయం 3 గంటల నుండి మధ్యా హ్నం 12 గంటల వరకు వ్యవసాయ బోరుబాలకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని రైతులు గమనించి పంటలకు నీరు పెట్టుకోవాలని సూచించారు.

## గోశాలకు గోవులను
## తరలించాలని ఆర్డీవోకు వినతి



**కదిరి రూరల్, మేజర్ న్యూస్:** కదిరి పట్టణంలోని లక్ష్మీ నరసింహస్వామి దర్శనం కోసం వచ్చే భక్తులు మొక్కుబడిగా స్వామి వారి ఆలయానికి ఓవులను దానం చేస్తారని కార్మిక సంస్థ, విశ్వహిందూ పరిషత్ బజరంగదళ్ సభ్యులు తెలిపారు. అయితే గోవులకు గోశాల లేకపోవడంతో కదిరి పట్టణంలో వీధుల వెంబడి తిరుగుతూ గోవులు ప్రమాదాల బారిన పడుతున్నాయని వారు ఆర్టీవో ఎంఎస్ ఎస్ శర్మ దృష్టికి తీసుకువచ్చారు. గోవుల సంరక్షణ కోసం ఆలయ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. కదిరి పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో గోశాలను ఏర్పాటు చేసి గోవుల ను తరలించాలని వారు ఆర్టీవోకు విన్నవించారు. స్పందించిన ఆర్టీవో త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో మధుసూదన్ రెడ్డి ,సాయి కుమార్ యాదవ్, ఒక్కల సుధాకర్, కుటాల లక్ష్మణ్, గణేష్ నాయక్, రాజేంద్రప్రసాద్, పవన్ కుమార్ ,సోమశేఖర్, సాయినాథ్ తదితరులు ఉన్నారు.

## మాజీ మావోయిస్టులకు
# న్యాయం చేయండి



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** మాకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాల స్థలాలను కొందరు ఆక్రమించుకొని అమ్ముకుంటున్నారని, తమకు న్యాయం చేయాలని మాజీ మావోయిస్టులు డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు కలెక్టరేట్లు అందుబాటులో ఉన్న డిఆర్ఓ విజయసారధికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం కలెక్టరేట్ ముందు వారు మీడియాతో మాట్లాడుతూ జనం జీవన స్రవంతిలో కలిసిపోవాలని ప్రభుత్వం పిలుపు కోసం తాము బయటకు వచ్చామన్నారు. ధరణి వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని మాజీ మావోలు సానుభూతిపరులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని అధికారులను కలిసి విన్నవించుకున్నామన్నారు. మండల పరిధిలోని కప్పల బండ గ్రామ పొలం సర్వేనెంబర్ 315-1 నందు సుమారు 20 మందికి ఐదు ఎకరాలు ప్రభుత్వం కేటాయించి పట్టాలు అందజేసిందన్నారు. గత ఆరేళ్ల క్రితం తాము అంతా కలిసి కొంత డబ్బులు కూడా ఆ భూమి ఆసామికి చెల్లించడం జరిగిందన్నారు. అయితే కొందరు విలువైన స్థలాలపై కన్నేసి తమ సామాజిక, ఆర్థిక, రాజకీయ బలంతో తమ స్థలాలను కబ్జా చేసి ఇతరులకు అన్ని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. తాము అధికారులందరికీ న్యాయం చేయాలని కోరామన్నారు. కబ్జాదారులు కోర్టుకు వెళ్లారని అయితే పుట్టపర్తి, పెనుకొండ కోర్టులలో తమకే కేటాయించాలని తీర్పునిచ్చారన్నారు. అయినప్పటికీ తమ రాజకీయ బలంతో కొందరు పెత్తందార్లు భూస్వామ్య విధానంతో ఆక్రమించుటకు ఆ స్థలాలను అమ్మకోవడం లాంటి చర్యలకు పూనుకున్నారన్నారు. జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ప్రజాస్వామ్యం పద్ధతిలో ఉద్యమాలు చేపట్టవలసి ఉంటుందని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలు వినతిపత్రం ఇవ్వడానికి మాజీ మావోలు బాలు, శ్రీనివాసులు, శ్రీరాములు, ఆదినారాయణ, బాలరాజు, కృష్ణా నాయక్, కుల్లాయప్ప తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ గురుకులాల్లో ఐదవ తరగతి,
## ఇంటర్ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గు గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 2025-26 విద్యా సంవత్సరానికి బాల, బాలికల ప్రవేశాలకు గాను ఈనెల 7 నుండి మార్చి 6 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి అనంతపురం జిల్లా కన్వీనర్ కే జయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ వెబ్సైట్ హెచ్ టిపిపిఎస్. ఏపీ బ్రాగ్ సెట్. ఏపీ సి ఎఫ్ ఎస్. ఎస్.ఇన్ లో దరఖాస్ చేసుకోవాలని ఆమె తెలిపారు. ఐదో తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న బాల, బాలికలకు ఏప్రిల్ 6వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లాలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి గురుకులల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## పరిటాల కుటుంబం పై
## తప్పుడు ఆరోపణలు చేయడం సరైంది కాదు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** పరిటాల కుటుంబం పై రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేయడం సరైనది కాదని టిడిపి ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఆయన మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, గ్రామాలకు తార్ రోడ్డు వేసి అభివృద్ధి అంటే ఏంటో చూపించి పరిటాల కుటుంబం ప్రజల మన్నలు పొందుతుంటే అది చూసి జీర్ణించుకోలేక ప్రకాష్ రెడ్డి వైసీపీ నాయకులచే గొడవలు సృష్టించి దాడులకు పాల్పడడం మంచిది కాదన్నారు.వైసీపీ నాయకుల మధ్య విబేదాలు వచ్చి లేని గొడవలను పరిటాల కుటుంబం పై నిందలు వేయాలని చూస్తే ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు.పోలీస్ అధికారులను వాచ్ మ్యాన్ గా పోల్చి పోలీస్ అధికారుల మనోభావాలు దెబ్బతినే విదంగా ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పోలీస్ అధికారులు సుమోటో గా ప్రకాష్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని, పచ్చని గ్రామాల్లో గోడవలు సృష్టించకుండా ప్రకాష్‌రెడ్డిని జిల్లా నుంచి బహిష్కరించాలని ఆయన ఎస్పీని కోరారు.

## మహిళలకు మరుగుదొడ్లను
# ఏర్పాటు చేయండి.

**కలెక్టర్ చేతన్ కు వినతిపత్రం అందచేసిన సిపిఐ తాలూకా కార్యదర్శి పవిత్ర.**



భారత కమ్యూనిస్ట్ పార్టీ (సి.పి.ఐ)



**మడకశిర, మేజర్ న్యూస్:** పట్టణంలో ప్రధానంగా మరుగు దొడ్లు లేక మహిళలు ఇబ్బందులకు గురువుతున్నారని సిపిఐ తాలూకా కార్యదర్శి పవిత్ర తెలిపారు. స్థానిక పట్టణంలోని సోమవారం తాహసిల్దార్ కార్యాలయంలో అధికారులు ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ చేతన్ కు ఆమె వినతిపత్రం అందచేశారు. అందులో భాగంగా పట్టణానికి వచ్చే మహిళలకు కనీస అవసరాలైన మరుగుదొడ్లు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె కలెక్టర్ కు విన్నవించింది . .అదేవిధంగా ప్రతి రోజు వందలాదిమంది విద్యార్థి నిలు ప్రతి రోజు వస్తుపోతున్నప్పటికి పట్టణంలో ప్రధాన కూడలిలో మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థినిలు, మహిళా ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, మరుగుదోడ్ల సమస్య ను పరిష్కరించాలని ఆమె వినతిపత్రం ధ్వారా కలెక్టర్ చేతన్ ను, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును కోరారు. ఈ కార్యక్రమం లో అధికారులు, తాలూకా సిపిఐ కార్యదర్శి పవిత్ర , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో వాహనం బోల్తా .. డ్రైవర్ కు తీవ్ర గాయాలు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలోని మరూరు టోల్ గేట్ సమీపంలో బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో కోడిమికి చెందిన బొలెరో డ్రైవర్ చౌడప్ప కు తీవ్ర గాయాలయ్యాయి. అనంతపురం నుంచి చెన్నేకొత్తపల్లి మండలం కేంద్రానికి సరుకుల లోడుతో వెళుతున్న బొలెరో వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడటతో ఈ ప్రమాదం చోటుచేస్తుంది. దీంతో తీవ్రంగా గాయపడిన అతనిని 1033 నేషనల్ హైవే అథారిటీ వారి అంబులెన్స్ ద్వారా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అతని పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి రైతు రిజిష్టర్ గుర్తింపు కార్డును
## పొందండి..ఏఓ అన్వేష్ కుమార్



**శింగనమల,మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పట్టాదారు పాసు పుస్తకం కలిగిన ప్రతి రైతు ఒక కొత్త ఐడి నెంబర్ ని కలిగి ఉండాలని శింగనమల మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రత్యేక ఐడి నెంబర్ పంట నమోదు,పిఎం కిసాన్ , ఇన్పుట్ సబ్సిడీ,ఇన్సూరెన్స్, రాయితీ విత్తనం లబ్ది, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో పంట ఉత్పత్తుల అమ్మకాలు వంటి తదితర పనులకి ఉపయోగించవచ్చని తెలియజేశారు.ప్రతి ఒక్కరికి ఆధార్ నెంబర్ ఏ విధంగా ఉంటుందో అదే విధంగా సాగు భూమి కలిగిన ప్రతి రైతు గుర్తింపు కార్డు నెంబర్ ని కలిగి ఉండాలని సూచించారు.రైతులు వారి పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డు కి అనుసంధానం అయినా మొబైల్ నెంబర్ తో రైతు సేవా కేంద్రాలలో ఉన్న వ్యవసాయ సిబ్బంది ని కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు.